ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 306, పేజీలు : 8+16వెల : 6.50

## విద్యుత్ వినియోగదారులపై రూ.21 వేల కోట్ల భారం
యూనిట్‌కు 10 పైసలు పైగా వడ్డింపు
ఏప్రిల్ 1 నుంచి సర్‌ఛార్జిల అమలు
3లో



ఫాం హౌస్ కుట్ర కేసు:
## సంతోష్, జగ్గుస్వామికి హైకోర్టులో ఊరట
### విచారణ 13కు వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామిలకు హైకోర్టులో మరింత ఊరట లభించింది. ఈ కేసులో సంతోష్‌కు ఇచ్చిన తాఖీదులపై ఈ నెల ఐదవ తేదీ వరకు విధించిన స్టేను హైకోర్టు 13వ తేదీ వరకు పొడిగించింది. ఇదే సమయంలో కేరళ వైద్యుడు జగ్గుస్వామికి ఇచ్చిన తాఖీదులపైనా హైకోర్టు స్టే ఇచ్చింది. వీరిద్దరిపై తదుపరి ఆదేశాల వరకు సిట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరాదని ఆదేశించింది. ఎమ్మెల్యేలకు ఎరకేసుగా వున్న ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్ విచారణ ఓ వైపు కొనసాగుతుండగానే ≫2

## జి20 సదస్సుకు సలహాలివ్వండి
2లో సన్నాహక సదస్సులో ముఖ్యమంత్రులతో ప్రధాని మోడీ

# బిజెపితో 'ఢీ'



### పార్లమెంట్‌లో పోరాటం చేద్దాం
### ఎంపీలకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం
### అభ్యంతరకర బిల్లులను అడ్డుకోవాలని సూచన
### సిబిఐ, ఇడి, ఐటి దాడులపై విపక్షాలతో కలిసి ఆందోళనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్5:** టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బిజెపిపై యుద్ధం కొనసాగించనున్నారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై టిఆర్ఎస్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌తో లోక్‌సభ,రాజ్యసభ పక్ష నేతలు కె.కేశవరావు, నామా నాగేశ్వరరావుతో పాటు అందుబాటులో ఉన్న పలువురు టిఆర్ఎస్ ఎంపీలు సమావేశమయ్యారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాష్ట్రం తరఫున, పార్టీ తరఫున లేవనెత్తాల్సిన అంశాలపై ఎంపీలకు కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. ఢిల్లీ పరిణామాలపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్ష పూరిత విధానాలను సభలో ప్రస్తావించాలని సూచించినట్లు తెలుస్తోంది. తెలంగాణ అభివృద్ధిని ప్రోత్సహించకుండా ద్వేష పూరితంగా వ్యవహరించడాన్ని సభలో ఎండగట్టాలని పిలుపునిచ్చినట్లు సమాచారం. ఇదే సమయంలో కేంద్రం ఏదైనా ప్రజా వ్యతిరేక బిల్లులు ప్రవేశపెట్టినా, బిల్లుల్లో ఏదైన అభ్యంతరాలు ఉన్నా వాటిని ఎండగట్టాలని, పార్లమెంట్‌లోనే ధర్నా చేసి ఆ బిల్లులు ఆమోదంచెందకుండా అడ్డుకోవాలని సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా బిజెపితో ఘర్షణ నేపథ్యంలో టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం సాయంత్రం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన అఖిల సమావేశానికి హాజరు కాలేదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో కల్వకుంట్ల కవితకు సిబిఐ నోటీసులు ఇవ్వడం, అంతకు ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు సిట్ ద్వారా నోటీసులు ఇవ్వడంతో బిజెపి,టిఆర్ఎస్ మధ్యం సంబంధాలు ఘర్షణాత్మకంగా మారిన విషయం తెలిసిందే. రెండుపార్టీలమధ్య యుద్ధం కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బీజీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో జరిగే అఖిల పక్ష సమావేశానికి హాజరయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూడా సమావేశానికి హాజరయ్యారు. పొరుగు రాష్ట్రమైన ఏపీ నుంచి అధికార ≫7

# గుజరాత్‌లో మళ్లీ బిజెపి హవా

### హిమాచల్‌లోనూ బిజెపిదే ఆధిక్యం
### ఢిల్లీ కార్పొరేషన్‌లో ఆప్ అధికారం!
### ఎగ్జిట్ పోల్స్ అంచనా

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రెండురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్రంలోను, రెండురాష్ట్రాల్లోను అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకే అధికార పగ్గాలుచేపట్టే అవకాశాలున్నట్లు ముందస్తు పోల్ సర్వేలు ప్రకటించాయి. ప్రధానంగా నాలుగుసంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్‌లో గుజరాత్‌లో బిజెపికి మెజార్టీ స్థానాలు దక్కించుకుప అవకాశాలు కనిపిస్తునానయి. అలాగే హిమాచల్ ≫2



సోమవారం అహ్మదాబాద్‌లో ఓటు వేసిన సిరా గుర్తు చూపుతున్న ప్రధాని మోడీ



సోమవారం వికారాబాద్ ధర్నాలో రేవంత్

6లో

## లక్ష మంది రైతులను పొట్టన పెట్టుకున్న పాపం కెసిఆర్‌దే
### తెలంగాణ బతుకులపై దాడి జరుగుతోంది: వికారాబాద్ మహాధర్నాలో రేవంత్‌రెడ్డి ఫైర్



## ఎఫ్ఐఆర్‌లో నా పేరు లేదు..
### 6న విచారణకు రాలేను.. 11,12,14,15 తేదీల్లో అందుబాటులో ఉంటా..
### సిబిఐకి కవిత లేఖ
### బెయిల్ పిటిషన్ వేసిన శరత్‌చంద్రారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్5:** ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సంబంధించిన లిక్కర్ స్కామ్ కేసులో సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని టిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సిబిఐ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్‌ని క్షుణ్ణంగా పరిశీలించాను. అందులో పేర్కొన్న నిందితుల జాబితాను కూడా చూశాను. దానిలో నా పేరు ఎక్కడా లేని విషయాన్ని తెలియజేస్తున్నాను' అని కవిత పేర్కొన్నారు. సిబిఐకి కేంద్ర హోం శాఖ చేసిన ఫిర్యాదు కాపీతో పాటు దాని ఆధారంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని తనకు అందించాలని కోరుతూ ఎమ్మెల్సీ కవిత సిబిఐకి లేఖ రాసిన విషయం తెలిసిందే. దానికి స్పందించిన సిబిఐ అధికారులు ≫2




BIG SAVINGS ALTO ₹60 100* S-PRESSO ₹63 100* WAGONR ₹60 100* CELERIO ₹58 100* ALTO K10 ₹75 100*

GOLD COIN OFFER ^ADDITIONAL GOLD COIN OFFER UP TO ₹5 000

Scan to know more. SMART FINANCE AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION ▸ Pre-approved loans ▸ Multiple financiers ▸ Custom generated loans ▸ Loan status tracking

ALTO S-PRESSO WAGONR CELERIO ALTO K10

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S.Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. *Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st December 2022.

# గుత్తికోయలకు హైకోర్టులో ఊరట

**(మొదటి పేజీ తరువాయి..)**

గిరిజనసంక్షేమశాఖ కమిషనర్, భద్రాద్రిజిల్లా కలెక్టర్, పిఓ ఐటిడిఎ-భద్రాచలం, జిల్లాపంచాయతీ అధికారి-కొత్తగూడెం, గ్రామ పంచాయతీ సెక్రటరీ-బెండాలపాడు, డిఎఫ్ ఓ-కొత్తగూడెం లను ప్రతివాదులుగా చేరుస్తూ, తమ వాదనలు వినిపించారు. 1994,2018 సంవత్సరాల పంచాయతీరాజ్ చట్టంలోని అంశాలతోబాటుగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,21,300-ఎ, 242,366 అధికరణల ప్రకారం ఆదివాసీల జీవించేహక్కుల్ని ఈచర్య కాలరాయడమేనని పేర్కొంటూ., అటవీహక్కుల చట్టం-2006లోని సబ్‌సెక్షన్(1) ఆఫ్ సెక్షన్3 ఆఫ్ 2006 ఫారెస్ట్ డ్వెల్లర్స్ ఏక్ట్ ని కూడా ధిక్కరించడమేనన్నారు. ఇందులో ఉన్న ప్రొవిజన్స్ ఏమంటే, ఈ ఒక్క సెక్షన్‌లోనే మొత్తం 13 సబ్‌సెక్షన్లు గిరిజనుల హక్కుల్ని కోడ్ చేస్తున్నాయి. ఇక్కడ స్థూలంగా తెలుస్తున్నది ఏమంటే..,అడవులమీదనే ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలు లేదా ఇతర సాంప్రదాయ వృత్తులవారి జీవనోపాధిని ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకోరాదని ఇందులో పేర్కొన్నారు. ఏదేని పరిస్థితుల్లో ఈ ఆదివాసీల వారు (13.12.2005 కటాఫ్ డేట్‌గా నిర్ధారించారు) అడవులను స్థావరంగా చేసుకుని బతుకుతుంటే, వారిని ఏదేని ప్రత్యేక పరిస్థితుల్లో వారు నివాసముంటున్న ప్రదేశాలనుంచి తరలించాల్సివస్తే, విధిగా ఈ కుటుంబాలకు ప్రత్యామ్నాయ సాగు భూములు, ఇతరత్రా ఉపాధి మార్గాలు (నష్టపరిహారంగా) సమకూర్చిన తరువాత మాత్రమే, ఖాళీ చేయించాలని ఆ చట్టం చెబుతున్న వెసులుబాటు కూడా ఈ రిట్‌లో గుత్తికోయలకు అనుకూలమైందని చెప్పవచ్చును. ఐతే తీర్పు పూర్తిపాఠం రావడానికి సమయం పడుతుంది కానీ, కోయలు దాఖలు చేసిన ఈ రిట్‌పిటిషన్‌ని ఏవిధమైన షరతులు లేకుండా "ఎలో" చేస్తున్నట్లు ప్రకటించడంతో, ఇది బెండాలపాడు పంచాయతీకి ప్రస్తుతానికి ఊరటలేని అంశమే. తదుపరి పర్యవసానాలు ఎలా ఉంటాయో వేచిచూడాల్సిందే.

# శరవేగంగా జాతీయ రహదారి నిర్మాణ పనులు

**(మొదటి పేజీ తరువాయి..)**

మధ్యన కూడా శరవేగంగా కొత్తలేయింగ్ ప్రారంభించారు. దీనికిగాను 3554.35 కోట్ల నిధులను మంజూరుచేశారు. 1073.53 హెక్టార్ల భూసేకరణ చేయగా, ఇందులో కేవలం 82.62 హెక్టార్లు మాత్రమే ప్రభుత్వ భూమి ఉన్నది. మిగిలింది ప్రైవేటు వ్యక్తులనుంచి సేకరించిందే. ఖమ్మంరూరల్, ఖమ్మంఅర్బన్, కొణిజర్ల, వైరా, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, ఆంధ్రాలోని చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి, మండలాల గుండా ఈ రహదారి ప్రయాణించి..,ఖమ్మం జిల్లా తల్లంపాడు వద్ద మొదలైన ఇది.,గుండుగొలను-కొవ్వూరు రోడ్‌కి దేవరపల్లి-ఎర్నగూడెం మధ్యలోని చిన్నాయగూడెం వద్ద కలుస్తుంది. ఖమ్మం జిల్లాలో 31, పశ్చిమగోదావరి జిల్లాలో 31 మొత్తం 62 గ్రామాల ప్రాధాన్యం ఇందులో ఉన్నది. మధ్యలో మొత్తం 8టోల్‌గేట్లను ప్రతిపాదించారు. 9 మేజర్-45 మైనర్ బ్రిడ్జిలు, ఒక ఆర్ఓబి, 280 మైనర్ కల్వర్టుల నిర్మాణం కూడా వేగంగా పూర్తయేందుకు యంత్రాంగం పరుగులు పెడుతున్నది. టోల్‌ప్లాజాలు,మేజర్ బ్రిడ్జిలు,ప్రజాబాహుళ్యసంబంధ ప్రఖ్యాత భవన సముదాయాలు,సుదూర ప్రాంతాలకు వేళ్ళే అన్నితరహా వాహనదారుల విశ్రాంతికోసం ఏర్పాటుచేసే వసతి ప్రదేశాల్లో విద్యుత్ వెలుగులు నిరంతరం ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గరిష్ఠంగా 100 కిలోమీటర్ల వేగాన్ని అనుమతించే ఈ నాలుగులైన్ల రహదారిలో 90శాతానికి పైగా మెలికలు లేకుండా తిన్నగా ఉండేలానే చూస్తున్నారు. అందుకోసమని రహదారి ఇరువైపులా ఇనుప కంచెలు వేస్తారు. ఎందుకంటే వేగంగా వెళ్ళే వాహనాలను పశువులు లేదా ఇతరత్రా ఆంటంకాలు కలుగకుండా ఈ చర్యలన్నమాట. దీంతోపాటే ద్విచక్రవాహనాల రాకపోకలకు సర్వీస్‌రోడ్లు ఉండనే ఉంటాయి. 162.126 కిలోమీటర్ల నిడివిగల ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి జంగారెడ్డిగూడెం లో ప్రధాన కార్యాలయం ఏర్పాటయింది. మొత్తం నాలుగు సెక్షన్లుగా విభజించుకుని, సివిల్ పనులను వచ్చే 2024 డిశెంబర్ చివరికల్లా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఎన్‌హెచ్ఎఐ ఇంజనీర్లు శ్రమిస్తున్నారు. ఇదీ స్థూలంగా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్‌హైవే ప్రత్యేకతలు.

**అశ్వారావుపేటకు దక్కని జాతీయరహదారి సేవలు :**

నిజానికి దశాబ్దాల కాలంగా అశ్వారావుపేట పట్టణానికి అన్ని కోణాల్లోనూ ప్రత్యేకతలుండేవి. కోల్‌కతా-ముంబై నగరాల మధ్యన నిత్యం ప్రయాణించే



వేలాది వాహనాలను సరిగ్గా దీన్ని సెంటర్‌పాయింట్‌గా నే పరిగణించేవారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత జాతీయరహదారుల నిర్మాణంమీద పూర్తి దృష్టిపెట్టింది. ఇందులో భాగంగానే ఈ ప్రాంతం గుండాకూడా నాలుగులైన్ల రహదారి మంజూరైన సందర్భంలో మూడేళ్ళక్రితం..,ఇది "బ్రౌన్‌ఫీల్డ్-హైవే" గా వస్తుందనుకున్నారు. బ్రౌన్‌ఫీల్డ్ అంటే అప్పటికే ఉన్న రహదారిని వెడల్పుచేస్తూ విస్తరించడం. అదే జరిగితే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అశ్వారావుపేట పట్టణం గుండా ప్రయాణించేది. కాగా భారత్‌మాలపరియోజన లో దూరాన్ని తగ్గిస్తూ తదనుగుణంగా సమయాన్ని,ఇంధనాన్ని, ఆదా చేయాలనే కేంద్ర సర్కార్ యోచనతో మొత్తం రహదారిని కొత్తగానే వేస్తుండటంతో (గ్రీన్‌ఫీల్డ్‌అంటేఇదే) అశ్వారావుపేట పట్టణానికి దక్షిణ దిక్కుగా కనిష్ఠంగా 30కిలోమీటర్ల దూరంనుంచి ఈ రహదారి వెళుతుంది. కాబట్టి అశ్వారావుపేట నుంచి అటు ఖమ్మం లేదా ఇటు రాజమండ్రి కి వెళ్ళాలంటే..,ఇప్పుడున్న పాత రోడ్‌లోనే ప్రయాణించాలి తప్ప, ఎన్‌హెచ్ ఎక్కడానికి వెసులుబాటు తక్కువ. ఎలా అంటే ఉదాహరణకు ఖమ్మం వెళ్ళేందుకు దీన్ని వాడుకోవాలనుకుంటే..,మందలపల్లి-రేచర్ల వద్దకు వెళ్ళి ఎక్కాలి. లేదా సత్తుపల్లి-వేంసూరు మధ్యన, పెనుబల్లి-కారాయగూడెం మధ్యన ఇచ్చే ఎగ్జిట్స్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. అలాంటప్పుడు ఇదంతా కాకుండా పాత దారిలోనే ఖమ్మం చేరడం సులభం. అలానే రాజమండ్రి వైపు వెళ్ళే ప్రయాణీకులు కూడా జంగారెడ్డిగూడెం,గోపాలపురం ల మీదుగానే దేవరపల్లి చేరుకుని, గుండుగొలను-కొవ్వూరు ఎన్‌హెచ్‌ని అప్రోచ్ అవడమే తేలిక. కాబట్టి అశ్వారావుపేటకు జాతీయ రహదారి సౌకర్యం లేకుండా పోయినట్లే. కాకపోతే ఖమ్మం-దేవరపల్లి ఈ నాలుగులైన్ల రహదారి పూర్తయితే మాత్రం అశ్వారావుపేట గుండా మితిమీరిన ట్రాఫిక్ మాత్రం గణనీయంగా తగ్గిపోతుంది. దీంతో ఖమ్మం-అశ్వారావుపేట-గోపాలపురం ల మధ్యన ఇప్పుడున్న పాత దారిలో రాకపోకలు సురక్షితం అవుతాయి.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది

**ఖమ్మం,డిసెంబర్ 5, ప్రభాతవార్త ః**

రాష్ట్రంలో ఉన్నటువంటి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరిస్తుందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. సోమవారం అల్లం నారాయణ ఖమ్మం విచ్చేసిన సందర్భంగా టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సారథ్యంలో జర్నలిస్టులు అల్లం నారాయణను కలిసి శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ జర్నలిస్టులతో ముచ్చటిస్తూ... జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇండ్ల స్థలాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగానే ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని,. అదే విధంగా జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా అడుగులు వేస్తుందన్నారు. దళితబంధును రాష్ట్ర వ్యాప్తంగా దళిత జర్నలిస్టులకు వర్తింప చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అమలులో కొచ్చాయని తెలిపారు. మిగిలిన కూడా వర్తింప చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్‌పాస్, రైల్వే పాస్‌లతో పాటు జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను అల్లం నారాయణ దృష్టికి యూనియన్ నాయకులు తీసుకువెళ్ళారు. జర్నలిస్టుల సమస్యలను



వెంటనే పరిష్కరించాలని, అక్కడే ఉనన్న డీపీఆర్ గౌస్‌పాషాను అల్లం నారాయణ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు వెనెనబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, రామకృష్ణ, ప్రశాంత్‌రెడ్డి, విజేత, గుద్దేటి రమేష్బఆబు,మందటి వెంకటరమణ, శెట్టి రజినీకాంత్, పిన్నెల్లి శ్రీనివాసరావు, కొరకొప్పుల రాంబాబు, అమరవరపు కోటేశ్వరరావు, టీఎస్ చక్రవర్తి, కెవి రాజేంద్రప్రసాద్, ముత్యాల కోటేశ్వరరవు, జగదీషన గోపి, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఉత్కంఠం శ్రీనివాస్, రసికే న్యూస్ ఉపేందర్, సాయి జీవన్‌రెడ్డి, పురుషోత్తం, నల్లమోతు శ్రీనివాస్, శ్రీనివాస్‌తో పాటు అల్లం నారాయణను కలిసిన వారిలో డీపీఆర్‌వో గౌస్‌పాషా, ఏపీఆర్‌వో వల్లోజి శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి బ్యూరో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయఎరువుల వాడకం ద్వారా నేలను పరిరక్షించుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**రఘునాథపల్లి, డిసెంబరు5 ప్రభాతవార్త :**

సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా నేలను పరిరక్షించుకోవచ్చు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిడిగొండ రైతువేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచనేల దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లాలో 62రైతు వేదికలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం సేంద్రీయ ఎరువులు వాడకం ద్వారానే నేలను పరిరక్షించుకోవచనచని అన్నారు. అవసరానికి మించి రసాయనాలు వాడడం ద్వారా నేల యొక్క సాంద్రత శక్తి కోల్పోతుందని అన్నారు. రైతులు ఒకేవిధమైన పంటలు కాకుండా వివిధ రకాల పంటలు వేయడం ద్వారా, పంటల మార్పిడి ద్వారా, భూసార శక్తిని పెంపొందించుకోవచ్చునని అన్నారు. నేల పరిరక్షణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి వ్యవసాయశాఖ ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతుందని సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చిరొట్ట తదితర వాటిని వాడడం ద్వారా నేలను రక్షించుకోవచ్చునని అన్నారు. పంటలు వేసేముందు నేల పరీక్షచేసి ఏ పంట వేస్తే దిగుబడి నేల సాంద్రతను బట్టి ఆ పంటలు వేయాలని కలెక్టర్ తెలిపారు. నేలను కాపాడుకుంటే వ్యవసాయం పాడి పరిశ్రమలు బాగుంటాయని అందుకు అందరూ నేలను రక్షించాలని నేలకు పరీక్షలు చేయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.వినోద్‌కుమార్, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ కవిత, రవి, రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఆదర్శ విద్యార్థులు

## అభినందించిన డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి



**కాటారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులను కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి సోమవారం అభినందించారు. లైఫై టెక్నాలజీతో పరికరాన్ని రూపొందించిన విద్యార్థులు యశ్వంత్, రిషిత్‌లను మ్యాథమెటిక్స్ ఆవిష్కరణల్లో రాణించిన దాక్షాయని, ప్రహర్షిణీలకు షీల్డ్‌లను అందజేశారు. నూతన ఆవిష్కరణలతో ప్రాజెక్టులను రూపొందించి రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఎనలేని ప్రతిభ ఉందని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు బీప రావు, వెంకట్, రోహిత్, వేణు, ప్రసాద్, శిరీష తదితరులు ఉన్నారు.

# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలి

**కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

రైతులు క్రమం తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలని టెక్నికల్ వ్యవసాయాధికారి జి.సారయ్య కోరారు. మృత్తిక దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని రైతు వేదికల్లో సోమవారం అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఆ సమావేశాల్లో పాల్గొన్న అధికారి మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి పచ్చరొట్ట ఎరువులు, సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. దీనివల్ల భూసారం నశించిపోకుండా ఉంటుందనా న్నరు. ఈ సమావేశాల్లో రైతుబంధు జిల్లా కమిటి సభ్యుడు యాకుబ్‌రెడ్డి, ఎఓ వెంకన్న, ఎపిఎం రాజీవ్, ధనసరి సిఇఓ మల్లారెడ్డి, ఎఇఓ రాజేందర్ పాల్గొన్నారు.




## సరస్వతి శిశుమందిర్ ప్రహారీ గోడ నిర్మాణార్థం విరాళం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని సరస్వతి శిశుమందిర్ ప్రహారీ గోడ నిర్మాణార్థం ప్రధాన ఆచార్యుడు మల్లేశ్వర్‌కు ఐటీసీ పీఎస్‌పీడీ విశ్రాంతి మేనేజర్ పీ.బీ.నిరంజన్, వైష్ణవి ఫోటో స్టూడియో సాకేతపురం (సారపాక) యజమాని ఎం.వీ.సుబ్రహ్మణ్యంలు రూ.10వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యుడు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి పువ్వాడను మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



పినపాక నియోజకవర్గంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమం ప్రారంభోత్సవాల సందర్భంగా విచ్చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను, ప్రభుత్వ విప్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావులను స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీలతతో పాటు మణుగూరు మండల జడ్పీటీసీ పోషం నరసింహారావు, అశ్వాపురం మండల జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, ఆళ్ళపల్లి ఎంపీపీ కోండ్రు మంజుభారగ్వఇ, అశ్వాపురం తుమ్మలచెరువు ఎంపీపీ తాటి పూజిత, తదితరులు ఉన్నారు.

## లక్ష్మీనగరంలో హనుమత్‌వ్రతములు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

లక్ష్మీనగరం గ్రామంలో వెలసి శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమత్ వ్రతములు సందర్భంగా ఆలయ పండితులు ఆరుట్ల రాజగోపాలాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామికి సుప్రభాతం, ఆరాధన, పంచామృతఅభిషేఖాలు, ప్రత్యేక అలంకరణ, సుందూర తమలపాకుల, అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న 60 జంటలతో హనుమత్ వ్రతములు నిర్వహించారు. ఈ పూజ చేయుట వలన నిత్యజీవితంలో ఉండే ఆర్థిక, మానసిక, శారీరక బాధలు, నవగ్రహముల వలన సంభవించే దోషములు తొలగి స్వామి వారి కృపవలన సకల సంపదలు కలిగి సుఖ సంతోషాలతో ఉంటారని, ఈ వ్రత విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. ఈ వ్రతంలో పాల్గొన్న జంటలకు స్వామి వారి వెండిరూపు, సింధూరం, తొటనములు, ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షులు సీరపు వీరరాఘవరెడ్డి, టిటిడి హెచ్‌డిపిపి ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, భీష్మాచార్యులు, పంపన సరోజ, శ్యామల, అనురాధ, అలివేలు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సాగులో ఉన్న భూములకు హక్కు కల్పించాలి

-డి.కొత్తగూడెం గ్రామస్తుల మొర

-ఐటిడిఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని డి.కొత్తగూడెం గ్రామపంచాయతీలో ఉన్న సర్వేనెంబర్ 36/4 భూమిలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఆదివాసీలకు చెందిన 60 కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా సాగుకుంటూ జీవిస్తున్నామని, అటువంటి భూములకు ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా దేవాదాయ శాఖకు చెందిన భూములు అంటూ అధికారులు ఇటీవల సర్వే నిర్వహించడం అన్యాయమని ఆ గ్రామస్తులు సోమవారం ఐటిడిఏ దర్బార్‌లో ఏపీవో డేవిడ్‌రాజ్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఇటీవల దేవాదాయ శాఖ మరియు రెవెన్యూ శాఖాధికారులు దబ్బనూతులకొత్తూరు పంచాయతీలో సర్వే నెంబర్ 36/4లో సర్వే నిర్వహించి ఈ భూములు దుమ్ముగూడెంలో ఉన్న ఆత్మారామచంద్రస్వామివారి దేవాలయానికి చెందినవని హద్దులు ఏర్పాటు చేశారు. దీంతో ఆ భూమిలో సాగుచేసుకుంటూ జీవిస్తున్న రైతాంగం ఐటిడిఏ అధికారులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జిల్లాలో అణిశెట్టిపల్లి, సుజాతనగర్ తదితర గ్రామాలలో దేవాలయానికి చెందిన భూములలో గిరిజనేతరులు ఇటుకబట్టీ వ్యాపారం, రియలేస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఆదివాసీలు ఎన్నోసంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములలోకి రావడం అన్యాయమని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అద్యక్షులు పాయం సత్యనారాయణ, అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరాం, డి.కొత్తూరు సర్పంచ్ పాయం తులసీ, వర్సా మల్లేష్, వర్సా నాగేశ్వరరావు, కొర్సా రామమ్మ, కుంజా మహేష్, పాల్గొన్నారు.

## ఆర్ఐటిఐ ఉత్తీర్ణత అయిన అభ్యర్థులకు జాతీయ అప్రెంటీషిప్ మేళా

భద్రాచలం, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ కళాశాల భద్రాచలం (కృష్ణసాగర్)లో ఐటిఐ ఉత్తీర్ణత అయిన అభ్యర్థులకు వివిధ పరిశ్రమలలో అప్రెంటీషిప్ ట్రైనింగ్ చేయుట కొరకు ప్రధాన జాతీయ అప్రెంటీషిప్ మేళా (పీఎంఎన్ఏఎం) నిర్వహించబడునని ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులందరూ ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అప్రెంటీషిప్‌ఇండియా.జీవోవి.ఇన్ నందు వారి పేరు నమోదు చేసుకుని, అట్టి నకలు కాపీని, ఒక బైయో డాటా ఫాంను, తమ సంబంధిత విద్యార్హత ధృవీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటీషిప్ మేళాకు హాజరుకావాల్సిందిగా సూచించారు. కావున భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఐటిఐ ఉత్తీర్ణత అయిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## ఐద్వా ఆధ్వర్యంలో చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐద్వా పట్టణ అధ్యక్షురాలు యు.జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి మాట్లాడుతూ.. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు హింస వ్యతిరేక దినోత్సవాలలో భాగంగా బాలికలకు, మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలికలు చట్టాలపై అవగాహన ఉంటే తద్వారా వారు రక్షించబడతారని తెలిపారు. సమాజంలో రోజురోజుకు హింస పెరిగిపోతోందని, హింసను అరికట్టాల్సిన ప్రభుత్వాలు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి మాట్లాడుతూ.. బాలికలు ధైర్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళ సంరక్షణకు భారత రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు ఉన్నాయని అవి అమలు చేయాలని కోరారు. భద్రాచలం న్యాయవాదులు నర్మదా, లలిత ఈ సందర్భంగా విద్యార్థినులకు చట్టాల గురించి వివరించారు. భద్రాచలం గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు మాట్లాడుతూ.. ఇటువంటి అవగాహన సదస్సులు బాలికలకు, మహిళలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఎన్.లీలావతి, జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థినిలకు ఉన్నత చదువులపై ఆర్థిక సహాయం

భద్రాచలం, ప్రభాతవార్త :



చర్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన కవిత అమృత బిఎస్సి ఎంఎస్‌సీ ఇంటిగ్రేటెడ్ చదువుతున్న బాలిక పై చదువులు చదవడానికి ఆర్థిక స్థోమత కొరకు గతంలో ఐటిడీఏ పిఓకి దరఖాస్తు పెట్టుకోవడంతో ఆమె పై చదువుల కొరకు అనగా మధ్యప్రదేశ్‌లోని హైదర్‌భూపాల్‌లో చదువుకోవడానికి గురుకులం తరపున రూ.25వేలు ఆర్థిక సహాయం అందించారు. దానికి సంబంధించిన చెక్కును పీఓ ఆదేశానుసారం అందించారు. ఐటిడిఏ ఏపీఓ జనరల్, ఇంచార్జ్ ఆర్సిఓ గురుకులం డేవిడ్‌రాజ్ తెలుపుతూ సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ సమక్షంలో ఆమెకు రూ.25వేల చెక్కును అందించారు. అలాగే దుమ్ముగూడెం మండలం అంజుపాక గ్రామానికి చెందిన కొర్స భారతి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఐజర్‌భూపాల్‌లో చదవడానికి ఆమె కూడా రూ.25వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, గురుకులం ఏవో నరేందర్ పాల్గొన్నారు.

## ఎంఎస్పీ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ నందు మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బచ్చులకూర వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ దేపంగి రమణయ్యలు పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదల సంక్షేమం కోసం, రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం మహాజన సోషలిస్టు పార్టీ అగ్రనాయకులు మందకృష్ణ నాయకత్వంలో ఏర్పడిందని, సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం, ఆర్థిక న్యాయం లక్ష్యాలతో ముందుకు వెళ్తుందని అన్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా సదస్సు డిసెంబర్ 15న తల్లాడలో నిర్వహించడం జరుగుతుందని, ఈ జిల్లా సదస్సుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామ మండల నూతన నిర్మాణంతో జిల్లా సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాజన సోషలిస్ట్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియర్, భద్రాచల నియోజకవర్గ బాధ్యులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యనారాయణ, కనుకు శ్రీనివాస్, తోకల దుర్గాప్రసాద్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కొట్టేసాయి, రావులపల్లి రవికుమార్, బొక్క రాంబాబు, అల్లాడి బాలరాజు, మహిళా సమైక్య నాయకులు మేకల లత, తెల్లం సమ్మక్క, కమ్మినేని రాధా, అనూష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మున్సిపాలిటీలో ఇక ఆమ్ ఆద్మీపాలన!

## 155నుంచి 175 వరకూ వస్తాయని ఎగ్జిట్‌పోల్‌సర్వేలు

**న్యూఢిల్లీ, డిసెంబరు5:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ మెజార్టీస్థానాలు కైవసం చేసుకుంటుందని ముందస్తు పోల్‌సర్వేలు స్పష్టంచేస్తున్నాయి. మొత్తం 250 వార్డులు మున్సిపల్‌కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిడి)లో ఉంటే పోల్‌సర్వేల ప్రకారం ఆప్ 155 స్థానాలు దక్కించుకుంటుందని అంచనా. ఆప్ 149నుంచి 171 వార్డులరకూ గెలుచుకుంటుందని వివిధ సంస్థలు ప్రకటించాయి. ఆజ్‌తక్, టైమ్స్‌నౌ సర్వేలు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ పార్టీ 146 నుంచి 156 స్థానాలవరకూ గెలుస్తుందని అంచనావేసింది. ఆజ్‌తక్ సగటున బిజెపి 69 నుంచి 91 వార్డులు గెలుస్తుందని, టైమ్స్‌నౌ సర్వేలో బిజెపి 84 నుంచి94స్థానాలు గెలుస్తుందని తేల్చింది. న్యూస్‌ఎక్స్ పోల్‌సర్వే ప్రకారం ఆప్ 159నుంచి 175 స్థానాలు గెలుచుకోగలదని తెలిపింది. బిజెపికి 70నుంచి ,92 స్థానాలవరకూ వస్తాయి. మొత్తం మూడుఛానళ్ల ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్‌కు పది లేదా అంతకంటే తక్కువ వార్డులే లభిస్తాయని తేల్చాయి.




గడచిన 15 ఏళ్లుగా బిజెపి అధీనంలో ఉన్న ఎంసిడి ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ చేతుల్లోకి వస్తోంది. కేజ్రీవాల్‌ప్రచారం ఆయన ఇచ్చిన హామీలు వంటివి మంచి ఫలితాలిచ్చాయి. అంతేకాకుండా అవినీతిని సమూలంగా నిర్మూలిస్తామన్న హామీలు కూడా జనంలోకి బలంగా చొచ్చుకుపోయాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు నిజం అయితే ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ ఎన్నికల్లో శక్తివంతమైన పార్టీగా నిలుస్తుంది. కేంద్రంలోని బిజెపి మంత్రులు, ఇతర ప్రముఖులందరినీ ప్రచారానికి పంపినా ఆప్‌కే ప్రజలు ఓటేసారని రుజువు అవుతుంది. ఢిల్లీ స్థానిక ఎన్నికలను జాతీయ అంశాలతోముడిపెట్టింది. ప్రధానిమోడీ అందరికీ అభివృద్ధిసందేశం ఢిల్లీ ప్రజల ముంగిట్లోకి వెళ్లలేదు. అంతేకాకుండా ఆప్ ఆదరణను కూడా అడ్డుకోలేకపోయింది.

ఆప్ ఇపుడు ఢిల్లీ రాష్ట్రప్రభుత్వం, మున్సిపాలిటీని కూడా నియంత్రించేందుకు సిద్ధం అవుతోంది. ప్రాథమిక మౌలికవసరులప్రాజెక్టులను మరింతగాచేపట్టేందుకు ఆప్ ముందుకువస్తోంది.

ఎంసిడిని గతంలో మూడు జోన్లుగా విభజించారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు జోన్లుగా విభజించారు. ఎన్నికలకు ముందే ఒకే సంస్థగా మొత్తంమూడు జోన్లను విలీనంచేసారు.




# ఎన్నికలపై బిజెపి 'ముందస్తు' వ్యూహం

## జాతీయ సమావేశాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** బిజెపి జాతీయ పదాధికారుల సమావేశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలో ప్రారంభించారు. ఈ నెల 5,6 తేదీల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో జరుగుతున్న ఈ సమావేశాలకు అన్ని రాష్ట్రాల అధ్యక్షులు, పదాధికారులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, రాష్ట్రాల ఇంచార్జ్‌లు హాజరయ్యారు. ప్రజా సంగ్రామ యాత్రలో ఉండటంతో బండి సంజయ్ ఈ సమావేశాలకు హాజరు కాలేకపోయారు. కాగా, తెలుగు రాష్ట్రాల నుంచి పురంధేశ్వరి, డికె అరుణ, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, సత్యకుమార్, మురళీధరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, సోమూ వీర్రాజు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. గుజరాత్ ఎన్నికలు ముగియడంతో..వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే తెలంగాణ, కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కవంలనాధ్ంలు ఫోకస్ చేయనున్నారు. ఎన్నికల కోసం అను సరించాల్సిన వ్యూహం, ఎత్తుగడలపై చర్చించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని ప్రత్యేక పరిస్థితులపై స్థానిక నేతలు సమర్పించే నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణలాంటి ప్రాంతీయ సెంటిమెంట్లు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేగాక 2024 లోక్‌సభ ఎన్నికల వరకెల్లా పార్టీని మరింత పటిష్టంగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు అనుసరించాల్సిన జాతీయ వ్యూహంపైనా ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తగినంత ప్రభావం చూపని రాష్ట్రాల్లో సంస్థాగతంగా ఎలా చొచ్చుకువెళ్లాలిలాంటి అంశాలపైనా చర్చించ నున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయా రాష్ట్రాల పార్టీ ఇంచార్జ్‌లతోపాటు కేంద్ర మంత్రులు, ఎంపీల నుంచి ఇందుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్‌ను బిజెపి అధిష్ఠానం ఎప్పటికప్పుడు తీసుకుంటూనే ఉందన్నది గమనార్హం. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంత శత్రుత్వ భావం ఇక్కడి అధికార టిఆర్‌ఎస్‌కూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి మధ్య నెలకొన్న దృష్ట్యా ఈ సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొన్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితకు సిబిఐ ఇటీవలే నోటీసు జారీ చేసింది. మరోవైపు టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు లాక్కునేందుకు ఎర వేశారంటూ బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు తెలంగాణ పోలీసుల ఆధ్వర్యంలోని సిట్ నోటీస్ జారీ చేసింది. దాంతో, ఈ రెండు పార్టీల మధ్య వైరం ముదురుతోందన్న భావన కలుగుతోంది. ఇంత జరుగుతున్నా ఇదంతా టిఆర్‌ఎస్, బిజెపిలు కలిసి ఆడుతున్న డ్రామా అంటూ కాంగ్రెస్ విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో వేళ్లానుకోవడం తేలికేమీ కాదని టిఆర్‌ఎస్‌పై గట్టిగా పోరాడటంతో పాటు తెలంగాణ సెంటిమెంట్‌కు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పార్టీనే ఇక్కడి ప్రజలు ఆదరిస్తారని స్థానిక నేతలు తమ పార్టీ అధిష్ఠానానికి ఇప్పటికే ఫీడ్‌బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# కత్తితో బెదరించి తల్లీ కూతుళ్లపై లైంగిక దాడి

**చెన్నై, డిసెంబరు 5:** తల్లీకుమార్తె ఇరువురినీ బెదిరించి ఇద్దరిపైనా లైంగిక దాడికి పాల్పడిన ఒక గంజాయి వ్యాపారిని పోలీసులు అరెస్టు చేసారు. రాణిపేట జిల్లా ఆర్కాట్ మాసపేటకు చెందిన భాస్కర్ గంజాయి వ్యాపారి, భార్య దుర్గ అదే ప్రాంతంలో వివాహిత ఒకరు భర్తతో విడిపోయి తన 17 ఏళ్లకుమార్తెతో కలిసి ఉంటోంది. ఈమె ఆర్కాట్‌లోని ఓ షూకంపెనీలో పనిచేస్తుండగా కుమార్తె ప్లస్‌టు చదువుతోంది. భాస్కర్‌భార్య దుర్గగకు ఆమహిళతో అప్పుడప్పుడూ ఘర్షణలు జరిగేవి. కొద్దినెలల క్రితం భాస్కర్ గంజాయి కేసులో అరెస్టు అయి వేలూరుజైలులో ఉన్నాడు. గత వారంజైలునుంచి విడుదలయ్యాడు.భాస్కర్ భార్యతో కలిసి మహిళ ఇంటికి వెళ్లాడు. దుర్గ బయటినుంచి తలుపు తాళంవేసి నిలుచుంది. భాస్కర్ మహిళను భాత్‌రూమ్‌లోకి తోసి బయట తలుపువేసి ఆమె కుమార్తెను కత్తితో బెదిరించి అత్యాచారంచేసాడు. నగ్నంగా నిలబెట్టి సెల్‌ఫోన్‌లో ఫోటోలు విడియోలు తీసాడు. ఆ తర్వాత బాత్‌రూమ్‌లో ఉన్న వివాహితను కూడా కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయం చెబితే ఇద్దరినీ చంపేస్తానని బెదిరించాడు. తరచూ విడియో చూపించి మహిళను బెదిరించి లైంగిక దాడికి పాల్పడేవాడు. మనస్తాపానికి గురైన మహిళ శనివారం రాణిపేట మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. పోలీసులు పోక్సో చట్టం కింద భాస్కర్‌తోపాటు ఆతని భార్యపైనా కేసునమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.



# సెనెగల్ పార్లమెంట్‌లో కుర్చీలు విసురుకున్న ఎంపిలు

**డకార్, డిసెంబర్ 5:** సెనెగల్ పార్లమెంట్‌లో ఎంపీల ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. ఒకరిపైకి ఒకరు కుర్చీలు విసురుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయింది. సెనెగల్ ప్రతిపక్షపార్టీ నేత మస్సాట సాంబ్.. అధికార పక్షం పార్లమెంట్ సభ్యురాలు అమీ నదియేను తొలుత చెంపదెబ్బ కొట్టారు. దాంతో, పార్లమెంట్‌లో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొన్నది. అమీ అక్కడే ఉన్న కుర్చీ తీసుకొని సాంబ్‌వైపు విసిరారు. దాంతో, మరికొందరు సభ్యులు వీరిద్దరినీ దూరంగా జరిపేందుకు యత్నించారు. ఈ ఘటనపై ఇరుపక్షాలు దూషించుకున్నాయి. ఆ తర్వాత సభ వాయిదా పడింది. ప్రస్తుత దేశాధ్యక్షుడు మ్యాకీ సాల్‌కు మూడోసారి పదవి కట్టబెట్టేందుకు ఓ ఆధ్యాత్మిక గురువు వ్యతిరేకంగా ఉన్నారు. ఎంపి అమీ దీనిని తప్పు పట్టారు. ఆమె వైఖరిపై ప్రతిపక్ష నేత మస్సాట అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన అమీ ముసిముసిగా నవ్వుతూ ఆయణ్ని వెక్కిరించారు. దాంతో, మస్సాట ఆగ్రహంతో ఆమె చెంపపై కొట్టారు. ఆ దేశంలో ఈ ఏడాది జులై నుంచే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఆ నెలలో జరిగిన ఓ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోవడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని పరిశీలకులు చెబుతున్నారు. ఆ దేశ అధ్యక్షుడి ఎన్నిక 2024లో జరగనున్నది.

# లూడో లో తనను తానే పణంగా పెట్టుకుని ఓడిపోయిన మహిళ!

**లక్నో, డిసెంబరు 5:** ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడిన కొందరు ఎంతదూరమైనా వెళ్తున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో జూదం ఆడేవాళ్లు తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఓ మహిళ జూదానికి అలవాటుపడింది. డబ్బులు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తనను తానే పణంగా పెట్టుకుని తన యజమాని వద్ద మరోసారి పందెం కట్టింది. అందులో ఓడిపోయి భర్తకు వదిలేసి అతనికి దగ్గరకు వెళ్లిపోవాల్సి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో పనిచేస్తున్న తన భర్త పంపిన డబ్బుతో రేణు అనే మహిళ జూదం ఆడేది. లూడో గేమ్‌కు బానిసైన ఆమె తన ఇంటి యజమానితో రోజూ ఆట ఆడేది. ఓ రోజు ఇద్దరూ ఆటలు ఆడుతూ బెట్టింగ్‌లు కడుతున్నప్పుడు ఆ మహిళ తన వద్ద ఉన్న డబ్బు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తననే పణంగా పెట్టుకుంది. అందులో కూడా ఓడిపోయింది. ఈ విషయాన్ని రేణు తన భర్తకు ఫోన్ చేసి జరిగిన మొత్తం చెప్పింది. ఆమె భర్త ప్రతాప్‌గఢ్‌కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనను వివరిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. తాను దేవ్‌కలిలో అద్దె ఇంట్లో ఉండేవాడినని రేణు భర్త పేర్కొన్నాడు. ఆరు నెలల క్రితం, అతను జైపూర్‌కు పని కోసం వెళ్లి తన భార్యకు డబ్బు పంపిస్తూనే ఉన్నాడు. ఆ మొత్తాన్ని రేణు జూదం కోసం ఉపయోగించింది. డబ్బు అయిపోయిన తర్వాత ఆమె లూడోలో పందెం కాసి తనను తాను కోల్పోయింది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మహిళ ఇప్పుడు ఇంటి యజమానితో కలిసి జీవిస్తోంది.



# విరామం లేకుండా పనిచేస్తున్నా విశ్రాంతి తీసుకోవాలని కోరిన సోదరుడు

## ప్రధానిమోడీతో సోదరుడు సోమాభాయ్‌మోడీ

**గాంధీనగర్, డిసెంబరు5:** గుజరాత్‌లో నేడు, రెండో, చివరి దశ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్రమోడీ అహ్మదాబాద్ లోని రాణిప్ ప్రాంతంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రధాని సోదరుడు సోమాభాయ్ మోడీ సైతం అదే పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. అనంతరం ఆయన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఆదివారం ప్రధాని మోడీ తమతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుని భావోద్వేగులయ్యారు. దేశం విరామం లేకుండా పనిచేస్తున్న నేపథ్యంలో కాస్త విశ్రాంతి కూడా తీసుకోవాలని సోదరుడిని కోరాను అని సోమాభాయ్ ఈ సందర్భంగా వెల్లడించారు. 2014 నుంచి జాతీయస్థాయిలో జరుగుతోన్న అభివృద్ధిని దేశ ప్రజలు విస్మరించలేరని, దాని ఆధారంగానే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులు ఓటేస్తారని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే ప్రజలంతా బాధ్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా గుజరాత్ తుది విడత పోలింగ్ వేళ ప్రధాని నరేంద్రమోడీ తన కుటుంబ సభ్యులను కలుసుకున్న విషయం తెలిసిందే. గాంధీనగర్‌లోని రైసన్ ప్రాంతంలో ఉంటున్న తన తల్లి హీరాబెన్ మోడీ నివాసానికి వెళ్లి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడారు.

# భారత్ జోడో యాత్రలో అనూహ్య పరిణామం

## రాహుల్‌తో కలిసి నృత్యం చేసిన గెహ్లాట్, సచిన్ పైలట్!

**ఝులావర్,డిసెంబర్ 5 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం సాయంత్రం మధ్యప్రదేశ్ నుంచి రాజస్థాన్ చేరుకుంది. ఈ యాత్ర సందర్భంగా రాజస్థాన్‌లో అనూహ్య పరిణామం జరిగింది. ఒకరికొకరు ఉప్పు, నిప్పుగా ఉండే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ ఝులావర్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో ఒకే వేదికపై కనిపించారు. వేదికపై గిరిజన నృత్య కళాకారులతో కలిసి రాహుల్ నృత్యం చేస్తుండగా, ఆయనతో వీరిద్దరూ కాలు కదిపారు. ఆ సమయంలో రాజస్థాన్‌కు చెందిన మరో కీలక నేత కమల్‌నాథ్ కూడా వేదికపై ఉన్నారు. రాహుల్ రాజస్థాన్ చేరుకోకముందు అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మద్దతుదారుల మధ్య ఆ రాష్ట్రంలో పోస్టర్ యుద్ధం జరిగింది.



ఇరువురు నేతల మద్దతుదారులు పోటాపోటీగా పోస్టర్లు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల ఎఐసిసి అధ్యక్ష స్థానానికి ఎన్నిక నిర్వహిస్తున్న సమయంలో ఇరు వర్గాల మధ్య విభేదాలు మరోసారి రచ్చకెక్కిన విషయం తెలిసిందే. గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్షుడైతే పైలట్‌ను ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలని ఆ పార్టీ అధిష్ఠానం యోచించినట్లుగా వార్తలొచ్చాయి. దాంతో, గెహ్లాట్ వర్గం అందుకు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. గెహ్లాట్‌ను ముఖ్యమంత్రిగా కొనసాగించాల్సిందేనని వారు పట్టుపట్టారు. ఒక వ్యక్తికి ఒకటే పదవి అన్న నిబంధనను ఆ సందర్భంగా రాహుల్ గుర్తు చేయడంతో గెహ్లాట్ వర్గం కంగారు పడింది. పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయకుండా ఒత్తిడి చేసింది. పైలట్‌ను సిఎంను చేస్తానంటే తాము రాజీనామా చేస్తామని 90మందికిపూగా ఎమ్మెల్యేలు బెదిరించారు. అందుకు సంబంధించిన వాదోపవాదాలు జరుగుతుండగానే గెహ్లాట్ ఎఐసిసి అధ్యక్ష ఎన్నికకు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దాంతో, గెహ్లాట్, పైలట్ వర్గీయుల మధ్య విభేదాలు తాత్కాలికంగా సద్దుమణిగాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 224

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,618

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్5:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 224 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,618 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38, 554 మంది కోలుకోగా 4434 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,630కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,977కి చేరగా, 79,87,277 మంది వరకు కోలు కున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,658కి చేరింది.అందులో 67, 53,573 మంది కోలుకున్నారు.

# రెండోవిడత గుజరాత్‌లో 58.7%పోలింగ్

## మోడీ,అమిత్‌షా సహా ఓట్లువేసిన ప్రముఖులు

**అహ్మదాబాద్, డిసెంబరు 5:** గుజరాత్ అసెంబ్లీకి రెండో విడతగాసోమవారం జరిగిన పోలింగ్‌లో 58.7శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 93 సీట్లకుగాను రెండోవిడత సోమవారంపోలింగ్‌జరిగింది. రాష్ట్రంలోని అహ్మదాబాద్; వదోదర, ఉత్తర, మధ్య ప్రాంతంలోని 14జిల్లాలపరిధిలోని నియోజకవర్గాల్లో ఈ పోలింగ్‌జరిగింది. 2.5 కోట్లమంది ఓటర్లు ఈ పోలింగ్‌లోపాల్గొన్నారు. మొత్తం 833 మంది అభ్యర్థులు ఈ పోటీలో ఉన్నారు. వీరిలో అనేక మంది ప్రముఖులు కూడా ఉన్నారు. మొదటి దశలో 63.3శాతం ఓటింగ్‌ఝరిగిన గుజరాత్‌లో దక్షిణగుజరాత్; సౌరాష్ట్రల్లో పోలింగ్ ఆశాజనకంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటలవరకూ అందిన సమాచారం మేరకు 58.7శాతం నమోదయింది. పోలింగ్ గడువుముగిసాక క్యూలో నిలుచున్న ఓటర్లతోకలుపుకుంటే పోలింగ్‌శాతం మరికొంత పెరుగుతుందని అంచనా. ప్రముఖుల్లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఘట్‌లోడియా స్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఒబిసి నేత అల్పేష్‌ఠాకూర్, పటీదార్‌కోటా ఉద్యమనేత హార్దిక్‌పటేల్, దళిత హక్కులనేత జిగ్నేష్ మేవాని వంటిప్రముఖులు ఈ పోటీలో ఉన్నారు. ప్రధాని నరేంద్రమోడీ రెండోదశ పోలింగ్‌లో క్యూలో నిలుచుని ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం రెండుదశలకుగాను రాష్ట్రంలో 51,782 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేసారు. మోడీ ఓటుహక్కుసందర్భంగా నిర్వహించిన నడకను రోడ్‌షోగానే కాంగ్రెస్ విమర్శించింది. ఎన్నికల సంఘంవద్ద తాము ఫిర్యాదుచేస్తామని, మోడీ, అమిత్‌షాలు ఓటర్లకు అభివాదం తెలుపుతూ వచ్చారని, ఇదికూడా ఎన్నికల నియమావళిని ఉల్లంగించి నట్లేనని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ సిఎం అభ్యర్థి ఇసుదాన్ గాద్వి తన ఓటును అహ్మదాబాద్‌లో వినియోగించుకున్నారు. తమ పార్టీ వందసీట్లకు పైగా గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ప్రధానిమోడీ తల్లి హీరాబెన్‌మోడీ కూడా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాయసన్ ప్రైమరీ స్కూలులో తన ఓటువేసారు. అంతకుముందు మోడీ ఆయన తల్లిని నివాసంలోకలిసారు. ఇక కేంద్ర మంత్రి అమిత్‌షా తన ఓటును అహ్మదాబాద్‌లో వేసారు. మొదటిసారి ఓటర్లు ఎక్కువమంది పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అమిత్‌షా తన కుటుంబసభ్యులతోకలిసి వచ్చారు. వారిలో బిసిసిఐ కార్యదర్శి జైషాకూడా ఉన్నారు. ఎఎంసి సబ్‌జోనల్ కార్యాలయంలోని పోలింగ్ బూత్‌లో



వారు ఓట్లువేసారు. సిఎం అభ్యర్థి భూపేంద్రపటేల్, గవర్నర్ ఆనందిబెన్‌లు కూడా పోలింగ్‌లోపాల్గొన్నారు. సిఎం షిలాజ్ అనుపమ్‌స్కూలులో ఓటువేస్తే గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌కూడా ఇదే ప్రాంతంలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి హార్దిక్‌పటేల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపి 150కుపైగా సీట్లు గెలుస్తుందని ప్రకటించారు.

# లాలూ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సక్సెస్



**పాట్నా,డిసెంబర్ 5:** ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్‌కు కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగినట్లు ఆయన కుటుంబసభ్యులు వెల్లడించారు. లాలూకు సోమవారం సింగపూర్‌లో ఈ శస్త్ర చికిత్స జరిగింది. లాలూకు ఆయన పెద్ద కూతురు రోహిణి ఆచార్య కిడ్నీ దానం చేశారు. వీరిద్దరూ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ ట్విటర్ ద్వారా తెలిపారు. తమ నాన్నగారిని ఆపరేషన్ థియేటర్ నుంచి ఐసియుకు షిఫ్ట్ చేశారని తేజస్వీ తెలిపారు. ఆస్పత్రిలో లాలూ ఉన్న వీడియోను కూడా తేజస్వీ ట్వీట్ చేశారు. కొన్నిరోజులుగా లాలూతోనే తేజస్వీ సింగపూర్‌లో ఉంటున్నారు. లాలూ క్షేమం కోసం ప్రార్థనలు చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని తేజస్వీ ట్విటర్‌లో పేర్కొన్నారు. పాట్నాసహా బీహార్‌లోని పలు ఆలయాల్లో లాలూ క్షేమం కోరుతూ ఆయన అభిమానులు సామూహిక ప్రార్థనలు చేశారు. సింగపూర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను వివాహమాడి అక్కడే స్థిరపడిన లాలూ కుమార్తె రోహిణి తన కిడ్నీని తండ్రికి దానం చేయడానికి ముందుకు వచ్చి అందరి ప్రశంసలూ అందుకున్నారు. తన తండ్రి ఎందరికో ఆదర్శమని, ఆయన కోసం తాను ఏది చేయడానికైనా సిద్ధమని ఆమె ప్రకటించారు. కిడ్నీ మార్పిడికి ముందు రెడీ టు రాక్ అండ్ రోల్..విష్ మీ గుడ్ లక్ అంటూ రోహిణి ట్వీట్ చేశారు. ఆస్పత్రిలో తన తండ్రితో దిగిన ఫోటోను షేర్ చేశారు.



**జర్మనీలో భారతీయులకు విద్యా, ఉద్యోగాలు మరింత సులువు**

**ఆ దేశ విదేశాంగ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్**

**బెర్లిన్, డిసెంబరు5:** భవిష్యత్తులో జర్మనీలో విద్యా, పరిశోధనలు, ఉద్యోగాలు చేయడం భారతీయులకు మరింత సులువకానుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్ పేర్కొన్నారు. ఆమె రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్ చేరుకొన్నారు. ఈ సందర్భంగా బేర్‌బాక్ మాట్లాడుతూ భారత్‌తో ద్వైపాక్షిక మొబిలిటీ అగ్రిమెంట్‌పై సంతకం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందంతో ఇరు దేశాల ప్రజల రాకపోకలు మరింత సులువు అవుతాయని వెల్లడించారు. భారత్ సందర్శన అంటే ప్రపంచంలో ఆరోవంతును చూసినట్లే అని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోగా భారత్ జనాభా చైనాను దాటేస్తుందన్నారు. ఇండో, పసిఫిక్ ప్రాంతంలో 21వ శతాబ్దంలో అంతర్జాతీయ విధానాలపై భారత్ స్పష్టమైన ముద్ర వేస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ 40 కోట్ల మంది ప్రజలను గత 15 ఏళ్లలో పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిందని, ఈ సంఖ్య ఐరోపా సమాఖ్య జనాభాతో సమానమన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యతలపై అన్నాలేనా స్పందిస్తూ ప్రపంచవ్యాప్తంగా కీలక పాత్ర పోషించడానికి భారత్ సిద్ధమైంది. ఈ విషయాన్ని బాలీలో జరిగిన జి20 సదస్సులో భారత్ చూపించింది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధాన్ని జి20 వ్యతిరేకించడంలో అద్భుత పాత్ర పోషించింది.

# 65 కోట్లు దాటేసిన ప్రపంచకరోనా కేసులు

## 66.46 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, డిసెంబరు 5: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు 65 కోట్లు దాటేసాయి. సోమవారం నాటికి 65 కోట్ల లక్షా 26వేల 734 మందికి కరోనాసోకి 66.46,993 మంది చనిపోయినట్లు తేలింది. మరో 37,068 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.63 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.93కోట్లమందికికరోనాసోకి వారిలో 19.64 లక్షలమందిచనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.17 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.94కోట్లమందికిపైగ ఆకరోనా బాధితులుంటే వారిలో 15.65 లక్షలమంది చనిపోయారు. మరో 8717 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20 కోట్లమందికి కరోనాసోకి 15 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.09 కోట్లవరకూ ఉన్నాయి. మరో 77.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.54 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,13 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,122 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 4,35,326 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.31కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 22,399 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,21,337 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.

# భవన నిర్మాణాలు, కూల్చివేతలపై ఢిల్లీలో మరోసారి నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకున్నది. రాజధాని పరిధిలో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాత్కాలిక నిషేధం విధించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధం అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, అత్యవసర ప్రాజెక్టుల నిర్మాణాలకు మినహాయింపు ఇచ్చారు. గత నెలలో రాజధాని ప్రాంతంలో గాలి స్వచ్ఛత రికార్డుస్థాయిలో క్షీణించింది. దాంతో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం విధించాలని కేంద్ర ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ ఢిల్లీలోని అధికారులకు సూచించింది.

దానిని అమలు చేయడంతో రోజుల వ్యవధిలోనే గాలి నాణ్యత మెరుగుపడటం గమనార్హం. అయితే, ఆ తర్వాత ఆ నిబంధనలను తొలగించారు. దాంతో, తిరిగి గాలి నాణ్యత క్షీణించింది. ఈ నేపథ్యంలోనే భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాజాగా నిషేధం విధించారు.




## మండలంలో మృత్తికా దినోత్సవం

సుజాతనగర్, డిసెంబర్ 5 - ప్రభాతవార్త:




మండలంలోని మూడు రైతు వేదికల్లో ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని నిర్వహజంచారు. రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రీయ ఎరువులు మర్చిపోయి అధిక దిగుబడులను ఆశించి రసాయన ఎరువులను భూమికి అధిక మోతాదులో వేయడం వల్ల భూమి నిస్సారం అయి రాబోయే తరాలకు హాని కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు విశ్వతేజ, రైతుబంధు కో ఆర్డినేటర్ భాగం మోహన్‌రావు, సర్పంచ్‌లు రవి, లలిత, సీకా కృష్ణవేణి, హిరాని, సీత, తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ చదువు కోసం ఆర్థిక సాయం

పాల్వంచ, డిసెంబర్ 5 - ప్రబాతవార్త:



పాల్వంచలోని శ్రీనివాస బంజారాకాలనీ నివాసి ఇమ్మడి మహేష్ అనే విద్యార్థి మెడిసిన్ ఎంట్రన్స్ రాసి 2200 ర్యాంకుతో కామినేని మెడికల్ కాలేజీలో సీటు సంపాదించాడు. కానీ వారి జీవనోపాధి చిన్న బడ్డీ కొట్టు మాత్రమే. రూ.1.15 లక్షల ఫీజు కట్టాల్సి ఉండగా పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ నాయకులు, మిత్రులు అందరూ కలిసి వర్తక సంఘం, వ్యాపారుల సహకారంతో ఆ నగదును జమచేసి అందించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, చలువాది రాజ్యలక్ష్మి, దారం శ్రీనివాసరావు, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, సచిన్ అగర్వాల్, బయ్యాన శశికుమార్, వనమా కిరణ్‌కుమార్, వనమా రమ్య, ఇమ్మడి ఆదిలక్ష్మిలు పాల్గొన్నారు.

## రైతువేదికలో మృత్తికా దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 5 - ప్రభాతవార్త:

మండల పరిధిలోని లోతువాగు పంచాయతీలో ఉన్న రైతువేదికలో వరల్డ్ సాయిల్‌డే సందర్భంగా వ్యవసాయ అధికారి రాకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ భూక్యా సోనా పాల్గొని మాట్లాడారు. రైతులు సేంద్రీయ ఎరువులు వాడి అధిక దిగుబడి పొందాలని, విపరీతమైన రసాయనిక ఎరువులను పురుగు మందులు ఇతర రసాయనిక ఉత్పాదకాలను వాడకంతో నేల స్వభావమే మారిపోతుందని, వాటిని తగ్గించి భవిష్యత్ తరాల వారికి సారవంతమైన, పోషఖ విలువ కలిగిన నేలలను అందించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయర్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూముల పట్టాలు ఏవి.?

**- కవిత, బీఎల్ సంతోష్ అరెస్టు కాకుండా ఒప్పందం**

**- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్**

పాల్వంచ, డిసెంబర్ 5 - ప్రబాతవార్త:




తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 15 లోగా పోడు పట్టాలిస్తామని చెప్పి నెల రోజులువుతున్నా గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. పోడు భూముల సర్వే పేరుతో భూముల లెక్కింపులు జరుగుతున్నాయి తప్ప పట్టాలు ఇవ్వడం లేదని విమర్శించారు. సర్వేల పేరుతో అమాయక ఆదివాసులు, అటవీ అధికారులకు మధ్య గొడవలు పెట్టిస్తుందని ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. తెలంగాణ ప్రజలందరినీ విద్య, ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసినట్టే ఆదివాసులను మోసం చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సీబీఐ, సిట్ రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. బీఎల్ సంతోష్ కోసం బీజేపీ ప్రభుత్వం, కవిత కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేరు ఉందని చెప్పి ఇప్పుడు కవితకు అందించిన ఎఫ్ఆఐఆర్‌లో ఎందుకు పేరు తొలగించారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్యేలను కొనడానికి తీసుకునే శ్రద్ధ, బీసీలకు న్యాయం చేయడంలో చూపడం లేదన్నారు. బీసీ కులగణన చేయడం లేదన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సామజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలన్యాయం కోసం మహా ఉద్యమం చేపట్టిందని అన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నాగరాజు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పర్ణశాలకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, జిల్లా అధ్యక్షుడు మడకం ప్రసాద్, గందం మల్లికార్జున్‌రావు, జున్ను రవి, రజిత, ఆదిలక్ష్మీ, దూడపాక నరేష్‌లు పాల్గొన్నారు.

## లింగ వివక్షత రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలి

**- జిల్లా ఎస్పీ వినీత్**

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 5 - ప్రభాతవార్త:



మహిళా భద్రత విభాగం తెలంగాణ రాష్ట్ర పోలీసుల ఆధ్వర్యంలో లింగ వివక్షత రహిత సమాజం కోసం జాతీయ ఉద్యమం - 2022ను పురస్కరించుకొని 23 డిసెంబర్ 2022 జిల్లాలో ఏహెచ్‌టీయూ, షీ టీమ్, ఉమెన్ హెల్ప్ డెస్క్ పోలీస్ ఆఫీసర్స్, చైల్డ్ లైన్ 1098, ఆశా వర్కర్లు, ఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ విడుదల చేశారు. ఇందులో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా షీటీం ఆధ్వర్యంలో బూడిదగడ్డ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీటీం ఇంచార్జి ఆర్ఎస్సై రమాదేవి, ఐసీడీఎస్ అధికారిణులు హరికుమారి, శివకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియాలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

కొత్తగూడెం, డిసెంబర్ 5 - ప్రబాతవార్త:



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో దివ్యాంగులకు ఆటల పోటీలు నర్విహించారు., పాల్వంచలో దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్న శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్ నుంచి వచ్చిన 40 మంది దివ్యాంగులు ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. డీజీఎ ఒపర్సనల్ సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన ఏరియా జీఎం జక్కం రమేష్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ప్రిన్సిపాల్ క్రిసోలైట్‌లు పాల్గొని బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, సీనియర్ పీవో సుధాకర్, మజ్జి మురళి, రమణారెడ్డి, సేవా కో ఆర్డినేటర్లు సాగర్, లవన్‌క ఉమార్, ఉమర్, రామాల ప్రసాద్, రాజశేఖర్, మహేష్, సేవా సెక్రటరీలు ఆదిలక్ష్మి, భూలక్ష్మి, అనీత, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలు తిరిగి పునరుద్దరించాలి

కొత్తగూడెం, డిసెంబర్ 5 - ప్రబాతవార్త:



మైనార్టీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని అందించారు,. ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఉపకార వేతనాలు యధావిధిగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దాదాపు 40 నుంచి 50 వేల మంది మైనార్టీ విద్యార్థులు నష్టపోతున్నారని, ఈ నిర్ణయంతో పేద, మధ్య తరగతి విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కరీంపాషా, యాకూబ్‌పాషా, జానీపాషా పాల్గొన్నారు.

## వడ్డెర కులానికి న్యాయబద్దంగా రావాల్సిన హక్కులను వెంటనే అందించాలి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 5 - ప్రభాతవార్త:

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా వడ్డెర్ల స్థితిగతులు మారడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి న్యాయబద్దంగా రావాల్సిన హక్కుల కోసం డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు కోరారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని అందించారు. వడ్డెర్లను బీసీ జాబితాలతో నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలని, వడ్డెర కార్పొరేషన్లకు రూ.వెయ్యి కోట్ల నిధులు ఇవ్వాలని, ప్రతీ చదువుకునే వడ్డెర విద్యార్థికి గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తెప్పర్ల దుర్గారావు, బోదాసు కనకరాజు, చిన్ని, గుర్రం శ్రీనివాస్, చల్లా సురేష్, గోగుల ప్రేంకుమార్, శ్రీను, అల్లకుంట శోభన్, వేముల ప్రసాద్, వల్లెపు ప్రవీణ్, ఇడిగట్ట సురేష్‌కుమార్ పాల్గొన్నారు.





## ఇండొనేసియాలో పేలిన భారీ అగ్నిపర్వతం

### ఆకాశంలో 15 కిలోమీటర్ల ఎత్తుకు విరజిమ్మిన బూడిద

**జకర్తా, డిసెంబరు 5:** ఇండోనేసియాలోని జావా ద్వీపంలో అతి ఎత్తయిన అగ్ని పర్వతం మౌంట్ సెమేరు ఆదివారం విస్ఫోటనం చెందింది. దాంతో, పెద్ద ఎత్తున లావా వెలువడింది. ఆకాశంలోకి 15 కిలోమీటర్ల ఎత్తు వరకూ బూడిదను విరజిమ్మింది. ఆ ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకుంది. దాంతో, అధికారులు సోమవారం గరిష్ఠస్థాయి నాలుగో నెంబర్ హెచ్చరికలు జారీ చేశారు. చుట్టుపక్కల ఉన్న దాదాపు 2500మంది స్థానికుల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పేలుడు జరిగిన ప్రాంతం నుంచి లావా 12 కిలోమీటర్లమేర విస్తరించింది. కనీసం 17 కిలోమీటర్ల దూరంలో ఉండాలని స్థానికులకు అధికారులు సూచించారు. అయితే, అగ్ని పర్వతం పేలుడు వల్ల ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని అధికారులు తెలిపారు. ఈ అగ్ని పర్వతం బద్దలు కావడం ఇది వరుసగా మూడో ఏడాది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన పేలుడు ఘటనలో 50మందికిపైగా మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. అగ్నిపర్వతం పేలిన తర్వాత జావాకు పశ్చిమ ప్రాంతాల్లో వరుసగా భూకంపాలు సంభవించాయి. గత నెలలో సంభవించిన భూకంపం వల్ల 300కుపైగా మరణించారు. 142 అగ్ని పర్వతాలతో కూడిన ఇండోనేసియాలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా వీటి సమీపంలో నివసిస్తున్న దేశం.

# లక్ష మంది రైతులను పొట్టనపెట్టుకున్న పాపం కెసిఆర్‌దే

- తెలంగాణ బతుకులపై దాడి జరుగుతోంది
- ఫామ్ హౌజ్‌లో మొద్దు నిద్రపోతున్న సిఎం
- వికారాబాద్ మహాధర్నాలో రేవంత్‌రెడ్డి ఫైర్

**వికారాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చినప్పటి నుంచి లక్ష మంది రైతులను పొట్టబెట్టుకున్న పాపం కేసీఆర్ కే దక్కిందని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఈ కార్యక్రమానికి మొదటి రోజు వికారాబాద్‌లో జరిగిన ధర్నా కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యమ సమయంలో మన యాస, భాషపై దాడి జరుగుతుందన్నారు..ప్రస్తుత టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మన బతుకులపై దాడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మన కల్చర్.. అగ్రికల్చర్ అని, అలాంటి అగ్రికల్చర్ కార్పొరేట్ కు కట్టబెట్టాలని చూస్తున్నారని, మళ్లీ రైతుల ు కూలీలుగా మార్చాలని కేసీఆర్ కుట్ర ఆరోపించారు. లిక్కర్ స్కాంలో ఉన్న వారిని గుంజుకొచ్చి జైల్లో పెట్టాలని ప్రధాని నరేంద్రమోదీని కోరుతున్నానని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కుట్రపన్ని రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలపై అభియోగం మోపితే..విచారణ సంస్థలకు సహకరించి వారిని గౌరవించారని గుర్తు చేశారు. ప్రస్తుతం బీఎల్ సంతోష్, ఎమ్మెల్సీ కవిత ఎందుకు విచారణకు హాజరు కావడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పై కుట్ర చేసి సమస్యలపై చర్చ జరగకుండా చేస్తున్నారని మండిపడ్డారు. రైతు బీమా ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్, పంట నష్టానికి బీమా ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. పంట బీమా ఇవ్వని కేసీఆర్ రైతుల చావులకు వెలకడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుకు సాయం చేయాలంటే రైతు చావాల్సిందేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. 80వేల మంది రైతులకు రైతు బీమా వచ్చిందని వ్యవసాయ మంత్రి చెబుతున్నారని, ఐదేళ్లలో 80వేల మంది రైతులు చనిపోయారని ప్రభుత్వం ఒప్పుకున్నట్లే అవుతుందని పేర్కొన్నారు. రైతుల ు పొట్టన పెట్టుకున్న కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటానికి వీల్లేదని ఉద్ఘాటించారు. మోదీ తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, రాష్ట్ర పెట్టుబడుల ు గుజరాత్ తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇక్కడ జరిగే దాడులు గుజరాత్ లో ఎందుకు జరగడంలేదని ప్రశ్నించారు. ఇతర పార్టీల ుంచి ఎమ్మెల్యేల కొ ుగోలు చేసిన కేసీఆర్..ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని అన్నారు. ఎనిమిదేళ్ల కలిసున్న బీజేపీ,టీఆరెస్ లు ప్రస్తుతం డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. 2015లో అన్యాయంగా తనను జైల్లో పెట్టి..నా కూతురు పెళ్లికి పోకుండా చేయాలని కుట్ర చేసిన కేసీఆర్..ఇవాళ నీ బిడ్డ ఇంటికి సీబీఐ వస్తుందని అన్నారు. మమ్మల్ని మింగిన పాపం ఊరికే పోదు..పక్క పార్టీల ు పతనం చేస్తే అధికారం శాశ్వతం అ ుకున్నావ్..అదే ఉసురు నీకు తగిలి నీ పార్టీ పీలికలై పోతుందని జోస్యం చెప్పారు. ఆ బాధతో కేసీఆర్ కృంగి..కృషించిపోతావని శాపనార్థాలు పెట్టారు. గోదావరి జలాలు రంగారెడ్డి జిల్లాకు రాకుండా అడ్డుకున్నది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. గోదావరి జలాలు కేసీఆర్ ఫామ్ హౌస్ ఉన్న మెదక్ జిల్లాకే పరిమితం చేశారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిలిపివేసి..70 శాతం పూర్తి అయిందని అంటావా..మూతి పండ్లు రాలగొడతా..అంటూ ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం చారిత్రాత్మక అవసరమని, అందరికీ న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఎప్పుడైనా ఎన్నికలు రావొచ్చు అని, ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ధరణిని బంగాళాఖాతంలో కలిపేద్దాం అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి రైతుకు రెండు లక్షలు రుణమాఫీ ఏక కాలంలో చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, ధరణి పోర్టల్ ఎత్తివేయాలని, రైతు రుణమాఫీ, రైతు భీమా ఇవ్వాలని, ఇతర రైతు సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ మహాధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమం మొదటగా వికారాబాద్ గడ్డపై నాంది పలికామని, ఇలాంటి ధర్నాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. రైతులను కంట తడి పెట్టిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం, డబ్బులకు లొంగకుండా కాంగ్రెస్‌పార్టీకి అధికారం కట్టబెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.రామ్మోహన్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ధారూరు మండల పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, జడ్పీటీసీలు సంతోష, ధారాసింగ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు కిషన్‌నాయక్, కౌన్సిలర్ మురళి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి తదితరులు ఉన్నారు.



వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ మహాధర్నాలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## పోలీసు శాఖ భూముల పరిరక్షణకు ప్రత్యేకంగా యాప్

### డిజిపి కార్యాలయంలో ప్రారంభించిన డిజిపి మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో పోలీసు శాఖకు చెందిన భూములను పరిరక్షించేందుకు ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొంది ంచారు. పోలీసు ల్యాండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం పేరిట ఏర్పాటైన ఈ యాప్‌ను డిజిపి మహేందర్ రెడ్డి సోమవారం నాడు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖకు చెందిన భూములను జియో ఫెన్సింగ్ చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల ఎక్కడా పోలీసు శాఖ భూములు దురాక్రమణ కు గురికాకుండా చూసేందుకు వీలవుతుందని ఆయన తెలిపారు. కొత్త యాప్‌వల్ల పోలీసు భూములను జిల్లాలు, కమిషనరేట్ల వారిగా డిజిటల్ ల్యాన్స్ రికార్డు చేయడం జరుగుతుందని ఇలాంటి ఏర్పాట్లు చేయడం ఇదే తొలిసారి అని ఆయన అన్నారు. పోలీసు ల్యాండ్ ఇన్ఫర్మేషన్ సిస్టంగా వ్యవహరించే ఈ విధానం వెబ్ అప్లికేషన్ ప్ర త్యేకమైన విధానంగా వుంటుందని ఆయన తెలిపారు. జియోస్పేషియల్ టెక్నాలజిని ఉపయోగించి తక్కువ సమయంలోనే పోలీసు భూముల రికార్డులను, సవ్యగా పార దర్శకంగా వుండేలా చూశామని డిజిపి తెలిపారు. ఇందులో డేటాబేస్, వెబ్ ఆధారిత జిఐఎస్ అప్లికేషన్‌గా అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. ఇందులో అన్ని జిల్లా లతో పాటు కమిషనరేట్లలోని పోలీసు భూముల రికార్డులను అక్కడి అధికారులు సవివరాలతో అందించారని ఆయన వెల్లడించారు. భూముల మ్యాప్‌లు కూడా ఇందు లో వున్నాయని ఆయన తెలిపారు. పోలీసు భూములతో పాటు పక్కనే వున్న రెవెన్యూ భూములు ఒకవేళ ఆక్రమణకు గురైతే వాటిని యాప్ వల్ల వెంటనే గుర్తించే అవ కాశం వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రే హౌండ్స్ అదనపు డిజిపి శ్రీనివాస్ రెడ్డి, ఫైర్ సర్వీస్ డిజి సంజయ్ కుమార్ జైన్, డిజిపి కార్యాల ఎస్టేట్ అధికారి వేణుగోపాల్‌లు పాల్గొనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనిట్ల అధికారులు వర్చువల్ ద్వారా పాల్గొన్నారు.

## ఎపి నుండి టిఎస్ చేనేతకు రూ.600 కోట్ల ఆర్డర్లు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ చేనేత కార్మికులకు చేతి నిండా పని దొరికింది. తెలంగాణ నుండి దుప్పట్లు, బెడ్ షీట్లు కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ నేత కార్మికులకు 600 కోట్ల రూపాయల మేర ఆర్డర్లు ఇస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్ల విద్యార్థుల కోసం 2.50 లక్షల బెడ్ షీట్లు, 55 వేల దుప్పట్లు కావాల్సి ఉందని ఆర్డల్‌లో పేర్కొంది. కాగా ఈ ఆర్డర్లకు అనుగుణంగా తెలంగాణ చేనేత సహకార సంస్థ టెస్కో ఈ నెల నుండే వస్త్రాలను తయారీ చేయించేందుకు నేత కార్మికులకు బాధ్యతలను అప్పగించనుంది. దీని నిమిత్తం టెస్కో వస్త్రాల తయారీ ప్రణాళికను రూపొందిస్తోంది. చేనేత సహకార సంఘాలతో పాటు, నేత కార్మికుల ద్వారా ఈ ఆర్డరును తయారు చేయించనుంది. ఈ ఉత్పత్తుల తయారీకి అవసరమైన నూలు, పాలిస్టర్, రంగులు, రసాయనాలు, ఇతర సాగ్రిని టెస్కో నేత కార్మికులకు అంద చేయనుంది.

## ఇంటర్ పరీక్ష ఫీజు గడువును 15 రోజులు పెంచాలి

### విద్యా శాఖ మంత్రి సబితకు టిపిజెఎంఎ వినతి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి-2023లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించడానికి గడువును పొడిగించాలని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) డిమాండ్ చేసింది. ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి నవంబర్ 30తో గడువు ముగిసిందని.. కానీ రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతానికిపైగా విద్యార్థులు ఇంకా ఫీజు చెల్లించలేదని.. ఈ నేపథ్యంలో అదనంగా రూ. 100 అపరాధ రుసుంతో కాకుండా పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువును మరో 15 రోజులు పొడిగించాలని టీపీజేఎంఏ నేతలు సోమవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. అపరాధ రుసుం లేకుండానే ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజును చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు నీట్, జెఇఇ ఉచిత కోచింగ్

> రెగ్యులర్ క్లాసులకు ఇబ్బంది రాకుండా
> జనవరి, ఫిబ్రవరిలో ప్రారంభం
>
> మార్గదర్శకాలు జారీ చేసిన
> ఇంటర్ విద్య కమిషనర్ నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు నీట్, జేఈఈలో ఉచిత కోచింగ్ ఇవ్వాలని ఇంటర్ విద్య అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు(డీఐఈవో) నోడల్ ఆఫీసర్లను ఆదేశిస్తూ ప్రొసిడింగ్స్ జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఉచితంగా కోచింగ్‌ను ఇవ్వనున్నారు.
ఇందులో భాగంగా 2023లో నీట్, జేఈఈ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల ఎంపిక ప్రక్రియను ఈ నెల నుంచే ప్రారంభించనున్నారు. డిసెంబర్ నెల చివరి నాటికి సిలబస్‌ను పూర్తిచేయనున్నారు. ఎంపిక చేసిన విద్యార్థులకు జనవరి, ఫిబ్రవరి నెలల్లో వారు ప్రస్తుతం చదువుతున్న కాలేజీలోనే వారికి ప్రత్యేకంగా జేఈఈ, నీట్‌పై శిక్షణ ఇస్తారు.
ఫిబ్రవరి చివరి వారంలో ప్రాక్టికల్ పరీక్షలు.. మార్చిలో వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరిలో జేఈఈ, నీట్ పరీక్షలు రాసే విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్షను నిర్వహించి ప్రతి జిల్లాల్లో నుంచి,, గ్రూప్ వారీగా 50 మంది బాలికలు.. మరో 50 మంది బాలు రు ఉండేలాగా చూస్తారు. ఎంపిక చేసి వారికి రెసిడెన్షియల్ విధానంలో ఇంటెన్సీవ్ రెసిడెన్షియల్ సమ్మర్ కోచింగ్‌ను ఇవ్వనున్నారు. ఉచిత శిక్షణను రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వనున్న నేపథ్యంలో మోడల్ స్కూల్స్ లో గానీ లేదంటే ప్రభుత్వ జనరల్ రెసిడెన్షియల్ కాలేజీల్లోగానీ మైనారిటీ గురుకులాల్లోగానీ ఇవ్వనున్నారు. ప్రస్తుతం స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్(ఎస్ఐవిఈ)గా కొనసాగుతున్న డాక్టర్ ఆర్ జ్యోత్స్న కోఆర్డినేట్ చేస్తారని ప్రొసిడింగ్స్‌లో పేర్కొన్నారు.

# సిరిసిల్ల నేతన్నల నైపుణ్యానికి అమెరికా చేనేత నిపుణురాలు అబ్బురం

- చేనేత పరిస్థితులు, నైపుణ్య రంగాలపై క్యారజాఫ్ అధ్యయనం



చీరెలను, చేనేత మగ్గాలను పరిశీలిస్తున్న క్యారజాఫ్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అమెరికాకు చెందిన చేనేత నైపుణ్య నిపుణురాలు కైరాజాఫ్ సిరిసిల్లలో సోమవారం పర్యటించారు. అమెరికా ప్రభుత్వ పరిశోదన గ్రాండ్‌తో ఆసియా ఖండంలోని వివిద దేశాల్లో చేనేత పరిస్థితులు నైపుణ్య రంగాలపైన సమగ్రమైన అద్యయనం చేస్తున్న కైరా తన అద్యయనంలో బాగంగా సిరిసిల్లలో పర్యటించారు. ఇప్పటికే పలు దేశాల్లో ఉన్న పరిస్థితులపైన అక్కడి చేనేత పరిశ్రమపైన ఆమె ఇతర నేత కార్మిక క్షేత్రాలు సిరిసిల్ల, సిద్దిపేట జనగామ లాంటి ప్రాంతాలలో పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలో ఉన్న పలువురు చేనేత కార్మికుల మగ్గాలను వారు నేస్తుననన బట్టలను వారి చేనేత నైపుణ్యాలకు సంబందిచిన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేనేత కళ నుంచి మరమగ్గాలవైపు సిరిసిల్ల నేతన్నలు మళ్ళిన చారిత్రాత్మక క్రమంపై ఆమె వివరాలను అడిగి తెలుసుకున్నారు. వినూత్నమైన చేనేత ఉత్పత్తులతో దేశ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చిన హరిప్రసాద్‌ను కలిశారు. ఆయన రూపొందించిన వివిద చేనేత ఉత్పత్తులను ప్రధానంగా అగ్గిపెట్టెలో పట్టేలా నేసిన చీరను చూసి ఆయె అబ్బుర పడ్డారు. ఇంత అద్భుతమైన ప్రతిభ నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులను ఇంత వరకు తాను చూడలేదన్నారు. కైరా బృందం వెంట స్థానిక టెక్స్‌టైల్ ఎడి సాగర్‌తో పాటు నేత కార్మిక సంఘాల ప్రతినిధులున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరమగ్గాలు, జౌళి అభివృద్ధి కార్పోరేషన్ అద్యక్షులు గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితో 'ఢీ'

పక్ష,ప్రతిపక్ష నేతలు ఇద్దరు హాజరు కావడ గమనార్హం. బిజెపిపై యుద్ధం కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ఈసారి పార్లమెంట్ సమావేశాలను బైకాట్ చేయవచ్చనని ప్రచారం జరిగింది. కానీ ఎంపీల సమావేశంలో సిఎం కెసిఆర్ పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎంపీలకు దిశానిర్ధేశం చేశారు. పార్లమెంట్‌లోనే తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్ష పట్ల పోరాటం చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చేస్తానని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ అన్నారని, ఇది ఎంత వరకు సమంజసం? అని సిఎం కెసిఆర్ స్వయంగా ఒకరోజు ముందు మహబూబ్‌నగర్ జిల్లాలో బహిరంగ సభలో తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ 40 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారని ఈ విధాఅలు ఎటువైపు దారి తీస్తున్నాయని,దేశంలో ఎక్కడో ఓ చోట తిరుగుబాటు రావాలని పేర్కొన్నారు. మా ఎమ్మెల్యేలను చీల్చే ప్రయత్నం చేసిన వారిని జైల్లో పెట్టామని పేర్కొన్నారు. ఎన్నో కలలతో సాధించుకున్న తెలంగాణపై కుట్రలు చేస్తే ప్రజలు ఎలా ఊరుకుంటారని పేర్కొన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేనితనంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భూగర్భ జలశాఖలోని గెజిటెడ్ పోస్టులకు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని భూగర్భ జల శాఖలోని గెజిటెడ్ పోస్టుల కోసం నేటి(మంగళవారం) నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 27 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ సోమవారం తెలిపారు. భూగర్భ జల శాఖలోని గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నవంబర్ 29న రెండు నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం తెలిసిందే. 32 గెజిటెడ్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 17/2022ను జారీ చేశారు.

## ప్రారంభమైన అతిపెద్ద రేడియో టెలిస్కోప్ నిర్మాణం



**లండన్, డిసెంబరు 5:** 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకటైన ది స్క్వేర్ కిలోమీటర్ ఆర్రే పేరుతో అతిపెద్ద రేడియో టెలిస్కోప్ నిర్మాణం ప్రారంభమైంది. ఆస్ట్రేలియాలో దీని నిర్మాణం ప్రారంభమైంది. నిర్మాణ పనుల్లో భాగంగా ఆస్ట్రేలియాలోని మార్చిసన్ ప్రాంతంలో 74 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో క్రిస్మస్ చెట్లలాంటివి దాదాపు లక్షకుపైగా యాంటెన్నాలను నిర్మించ నున్నారు. దక్షిణాఫ్రికా లోనూ దీని నిర్మాణం జరగనున్నది. 2028 వరకెల్లా ఈ టెలిస్కోప్‌ను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ ప్రధాన కార్యాలయం యుకెలో ఉంటుంది. ఖగోళంలో పలు మిస్టరీలను ఛేదించడంలో ఈ టెలిస్కోప్ ఉపయోగ పడుతుందని అంచనా వేస్తున్నారు. ఐన్‌స్టీన్ సిద్ధాంతాల్లోని వాస్తవాల్ని కూడా దీని ద్వారా తెలుసుకునే అవకాశమున్నదని భావిస్తున్నారు. స్థలం, కాలం సాపేక్షమన్నది ఐన్‌స్టీన్ సిద్ధాంతం. వేగంగా ప్రయాణిస్తే కాలం నెమ్మదిస్తుందని ఐన్‌స్టీన్ సూత్రీకరించారు. అంతేగాక ఈ టెలిస్కోప్ సాయంతో భూమిలాంటి నివాసయోగ్య గ్రహాలు విశ్వంలో ఇంకా ఎక్కడైనా ఉన్నాయా..? అన్నది కూడా స్పష్టం కానున్నట్లు భావిస్తున్నారు.

## పర్సనల్ రుణాల్లో ఎస్‌బిఐ రికార్డు

### చైర్మన్ దినేష్‌ఖారా

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పర్సనల్ రుణలను మంజూరు చేయడంలో ఎస్‌బిఐ రికార్డు సృష్టించింది. ఈ ఏడాది నవంబరు నెలాఖరు నాటికి 5 లక్షల కోట్ల రూపాయలను అధికమించి పర్సనల్ రుణాలుగా పంపిణీ చేసింది. మొత్తం బ్యాంకింగ్ రంగంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తోందని ఎస్‌బిఐ చైర్మన్ దినేష్‌ఖారా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌బిఐ తీసుకున్న కీలక నిర్ణయాలు, వ్యూహాత్మక చర్యలు, డిజిటల్ వినియోగం పెంచడం వంటి కారణాలతో పర్సనల్ రుణాల విభాగంలో ఈ రికార్డు సాధ్యమైందన్నారు. బంగారం, ఆటో, విద్య, పెన్షన్ తదితర వాటికి ఏడాది కాలంలో లక్ష కోట్ల రూపాయల విలువైన రుణాలు ఇచ్చినట్లు వివరించారు. ప్రధానంగా తాము వ్యక్తిగత రుణాల విస్తరణకు వేతన జీవులతో పాటు, మెరుగైన ఆర్థిక ప్రొఫైల్ ఉన్న వారిపై దృష్టిసారించినట్లు వివరించారు. అలాగే గృహ రుణాల విభాగానికి సంబంధించి ఎస్‌బిఐ 7 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుందన్నారు. ఇదే 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి 10 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

## జర్నలిస్టులకు కులం, మతంతో సంబంధంతో లేకుండా ఆదుకోవాలి

### 'జర్నలిస్టు బంధు' ప్రకటించాలి: మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి స్వరాష్ట్ర సాధనలో భాగస్వాములైన జర్నలిస్టులకు కులం, మతంతో సంబంధంతో లేకుండా ఆదుకోవాలని, రైతుబంధు,




ప్రసంగిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

దళితబంధు తరహాలో జర్నలిస్టులకు ప్రత్యేకంగా 'జర్నలిస్టు బంధు' ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మహజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన సమావేశంలో మందకృష్ణమాదిగ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో సమాచార శాఖకు ప్రత్యేక మంత్రి, పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడం విచారకరమని అన్నారు. సమాచార శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉండడం వల్ల జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు తమ సమస్యలను ప్రభుత్వానికి నేరుగా చెప్పుకోవడానికి అవకాశం లేకుండా పోతోందని అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో జర్నలిస్టు సంఘాలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి జర్నలిస్టుల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అండగా ఉంటుందని, నూతనంగా ఏర్పాటైన మహజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జాతీయ మహాసభలను వచ్చే యేడాది ఫిబ్రవరి 23న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈలోగా అన్ని జిల్లాల్లో, నియోజకవర్గాల్లో, మండల కేంద్రాల్లో నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు.

# విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్

> 112.81 బిలియన్ యూనిట్లకు చేరిక
> పెరిగిన 13.6 శాతం వినియోగం
> దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఇదే పరిస్థితి
> తెలంగాణలోనూ 10171 మెగావాట్లకు చేరిన విద్యుత్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** దేశంలోనూ, రాష్ట్రంలోనూ క్రమేపీ విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ప్రస్తుతం రబీ సీజను ప్రారంభం కావడం, ఆర్థిక కార్యకలాపాలు మరింత మెరుగుపడిన నేపధ్యంలో విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం దేశ వ్యాప్తంగా గత నెలాఖరుకు విద్యుత్ వినియోగం 112.81 బిలియన్ యూనిట్లకు చేరుకుని 13.6 శాతం మేర రెండంకెల వృద్ధి రేటు నమోదైంది. విద్యుత్ వినియోగం ముఖ్యంగా బలమైన ఆర్థిక కార్యకలాపాల పెరుగుదలను చూసిస్తోందని విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉత్తర భారత దేశంలో హాటింగ్ ఉపకరణాల వినియోగం, రబీ పంటల సీజన్ ప్రారంభం కావడంతో ఆర్థిక కార్యకలాపాలు మరింత మెరుగుపడటం వల్ల విద్యుత్‌కు రానున్న నెలల్లో మరింత డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నాయి.
ప్రస్తుత రబీ సీజనులో పంటలకు నీటి పారుదల నిమిత్తం గొట్టపు బావులను నడపడానికి రైతులు విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. గత ఏడాది నవంబరు నెలలో దేశ వ్యాప్తంగా 99.32 బిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరగ్గా, ఈ ఏడాది నవంబరు నెలలో అది 112.81 బిలియన్ యూనిట్లకు పెరిగింది. విద్యుత్ వినియోగంలో ఈ పెరుగుదల బలమైన వృద్ధి, స్థిరమైన రికవరీని సూచిస్తుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు భావిస్తున్నారు. దేశ వ్యాప్తంగా పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు మరింత మెరుగయ్యే దృష్ట్యా రాబోయే నెలల్లో విద్యుత్ వినియోగంతో పాటు, డిమాండ్ కూడా అధిక వృద్ధిని సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో వచ్చే వేసవి కాలంలో విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్ పట్ల రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ హెచ్చరించింది. ఈ మేరకు ఎలక్ట్రిసిటీ అథారిటీ తాజాగా రాష్ట్రాలకు ముందస్తు జాగ్రత్తలు సూచించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 215 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరగ్గా, 2023 ఏప్రిల్ నెలలో విద్యుత్‌కు మరింత డిమాండ్ ఎక్కువగా ఉంటుందని భావిస్తోంది. గత ఏప్రిల్ కన్నా రానున్న ఇదే నెలకు 9 శాతం అధికంగా విద్యుత్‌కు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తోంది.
ఈ నేపథ్యంలో వచ్చే ఏప్రిల్ నెలలో దేశ వ్యాప్తంగా 230 గిగావాట్ల నుండి 239 గిగావాట్ల వరకూ విద్యుత్ డిమాండ్ పెరగవచ్చని లెక్క కట్టింది. ఇక తెలంగాణ విషయానికి వస్తే రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో క్రమేపీ పెరుగుదల చోటు చేసుకుంటోంది. రాష్ట్రంలో యాసంగి (రబీ) సీజను ప్రారంభమై వివిధ పంటలకు సంబంధించి నాట్లు, విత్తడం వంటి వ్యవసాయ కార్యకలాపాలు గత పది రోజులుగా ఊపందుకున్నాయి. మరోపక్క పారిశ్రామిక, ఐటీ రంగాలు పూర్తి స్థాయిలో పని చేస్తుండటంతో విద్యుత్ వినియోగంలో పెరుగుదల చోటు చేసుకుంటోంది. గత నెల 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 9149 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరగ్గా అది క్రమేపీ పెరుగుతూ వస్తోంది.
21వ తేదీకి 9220 మెగావాట్లు, 25వ తేదీకి 9656 మెగావాట్లు, 30వ తేదీకి 9953 మెగావాట్లు, ఈ నెల 1వ తేదీకి 10041 మెగావాట్లు ఉండగా ఇప్పుడది 10171 మెగావాట్లకు విద్యుత్ వినియోగం పెరిగింది. వచ్చే వేసవి సీజన్‌లో పీక్ డిమాడ్ 17 వేల మెగావాట్లకు చేరుకున్నా విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా మందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ ట్రాన్స్‌కో వర్గాలు వెల్లడించాయి.

# మెస్సీ కొడుకు మహాతుంటరి!

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న అంతర్జాతీయ ఫుట్‌బాల్‌టోర్నీలో అర్జంటీనాస్టార్ లియోనల్ మెస్సీ కొడుకు అల్లరికింగ్ అయ్యాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్‌కు మెస్సీ భార్య ఆంటోనలిలా రొక్కుజో తన కుమారుడితో హాజరయింది. మ్యాచ్‌లో 35వ నిమిషంలో మెస్సీ గోల్‌చేసినపుడు కొడుకుతో సంతోషం పంచుకున్న ఆంటోనిలా మెస్సీకి ఫ్లైయింగ్‌కిస్



ఇచ్చింది. అయితే ఆ తర్వాత కాసేపటికే మెస్సీ కొడుకు తనలోని తుంటరితనాన్ని బైటికి తీసాడు. నోటిలో ఉన్న చూయింగ్ గమ్‌ను బయటకు తీసి ఎదురుగా ఉన్న ఫ్యాన్స్‌పైకి విసిరేసాడు. ఈ చర్యతో షాక్ తిన్నవాళ్లు వెనక్కితిరిగిచూడడదా చేసింది మెస్సీ కొడుకు అని తెలుసుకుని ఏమీ అనలేకపోయారు. అయితే తల్లి ఆంటోనిలా రొక్కుజోమాత్రం కొడుక్కి చీవాట్లుపెట్టింది. ఇందుకు సంబంధించినవిడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఫ్యాన్స్ ఫన్నీకామెంట్స్ వెల్లువెత్తించారు. మెస్సీ వారసుడు అంటున్నారు. ఆతడి లక్షణాలు ఒక్కటికూడా రాలేదు. పిల్లాడి వల్ల చాలా ముప్పు వెంటనే స్కూలుకు పంపిం చేయండి వాళ్ల నాన్నకనిపించేసరికి ఆతనిపై వేద్దామనుకున్నాడు.

కానీ మిస్ అయిపోయింది అంటూపే ర్కొన్నారు. ఇకప్రీక్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాను 2:1తేడాతోఓడించిన మెస్సీ జట్టు ఈనెల 10న జరగనున్న క్వార్టర్‌ఫైనల్‌లో నెదర్లాండ్స్‌తో తలపుడుతుంది. ఇకాస్ట్రేలియాతో మ్యాచ్ మెస్సీ కెరీర్‌లో వెయ్యోమ్యాచ్. ఈమ్యాచ్‌లో గోల్‌చేసిన మెస్సీ దిగ్గజం మరడోనారికార్డు బద్దలుకొట్టాడు.

# పీలే రికార్డుబ్రేక్‌చేసిన ఎంబాపే



**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ నాకౌట్‌మ్యాచ్‌లు రికార్డులతో హోరెత్తిపోతున్నాయి. ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో ఫ్రాన్స్ స్టార్‌ప్లేయర్ కిలియన్ ఎంబాపే డబుల్ గోల్స్‌తో చెలరేగాడు. ఈ టోర్నీలో ఆతడు ఇప్పటికే ఐదు గోల్స్ కొట్టాడు. గత టోర్నీలో నాలుగుసాధించాడు. ఫిఫా వరల్డ్‌కప్స్‌లో అత్యధిక గోల్స్‌చేసిన ఆటగాళ్ల జాబితాలో అర్జంటీనా దిగ్గజం డీగో మరడోనా, పోర్చుగల్ కెప్టెన్ క్రిస్టియానో రొనాల్డోలను అధిగమించాడు. ప్రస్తుతం అర్జంటీనా స్టార్ లియోనల్ మెస్సీతో కలిసి జాయింట్‌గా 9 గోల్స్‌తో ఉన్నాడు. ఈ రికార్డుతో పాటు బ్రెజిల్ దిగ్గజం పీలేపేరిట 60ఏళ్లుచెక్కుచెదరకుండా ఉన్న మరో రికార్డునుకూడా ఎంబాపే బ్రేక్‌చేసాడు. అదేమిటంటే 24 ఏళ్లలోపే ప్రపంచకప్ టోర్నీల్లో ఎక్కువ గోల్స్‌చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డుసాధించాడు. పీలే 24 ఏళ్లలోపు మూడు గోల్స్‌సాధించాడు. ఈ రికార్డు 60 ఏళ్లుగా చెక్కుచెదరలేదు. ఇపుడు ఎంబాపే 23 ఏళ్లకే తొమ్మిది గోల్స్‌తో కొత్తచరిత్ర రాసాడు. ఆతనితోపాటు ఒలివర్ గిరౌడ్‌కూడా ఓగోల్‌సాధించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్‌లోఫ్రాన్స్ 3:1తో పోలెండ్‌జట్టును ఓడించింది. ఒలివర్ గిరౌడ్ 44వ నిమిషంలో గోల్‌సాధించగా ఎంబాపే 74, 91వ నిమిషంలో రెండు గోల్స్ రాబట్టాడు. పోలెండ్ తరపున రాబర్ట్ లావెండోస్కీ అదనపు సమయం తొమ్మిదోనిమిషంలో ఏకైక గోల్ అందించాడు.




## తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్

# అద్భుత విజయం

## 74 పరుగుల తేడాతో పాక్ ఓటమి

**రావల్పిండి:** పాకిస్థాన్‌లోజరిగిన తొలిటెస్టులో ఇంగ్లండ్‌జట్టు అద్భుత విజయం సాధించింది. చివరిరోజు విజయం ఇరుజట్లమధ్య ఊగిసలాడింది. చివరికి ఇంగ్లండ్ పుంజుకుని పాక్ ఫ్యాన్స్‌కు నిరాశమిగిల్చింది. 74 పరుగులతో ఇంగ్లండ్ విజయం సాధించింది. భారీ స్కోర్లు నమోదయిన ఈ మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 657 పరుగులుచేసింది. తొలిరోజే నలుగురు బ్యాటర్లు సెంచరీలతో 506 పరుగులుచేసి ప్రపంచరికార్డు సాధించింది. పాక్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగానే బదులిచ్చింది. 579 పరుగులుచేసి ఆలౌట్ అయింది. ఆజట్టులో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలుచేసారు. 78 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లీస్‌జట్టు 35.5 ఓవర్లలోనే 264 పరుగులుచేసి నాలుగోరోజు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఇదొక సాహసమనే చెప్పాలి. టి20 ప్రపంచకప్ విశ్వవిజేతగా పాజిటివ్ మైండ్‌తో పాక్ గడ్డపై అడుగుపెట్టిన ఇంగ్లండ్ జట్టు ఈ టెస్టులో విజయంపై అలా తన ఆత్మవిశ్వాసం ప్రకటించింది. 364 పరుగుల లక్ష్యంతో చివరి ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ నాలుగోరోజు ఆటముగిసేసమయానికి 80 పరుగులుచేసి రెండు కీలక వికెట్లు కోల్పోయింది. చివరిరోజు పాకిస్థాన్ విజయానికి 263 పరుగులు అవసరం కాగా ఇంగ్లండ్ గెలవాలంటే 8 వికెట్లు పడేయాల్సిన పరిస్థితి. చివరిరోజు ఆట ఆరంభంలోనే ఇమామ్ ఉల్‌హక్ వికెట్‌తీసిన ఇంగ్లండ్ బౌలర్లు పాక్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. అయితే ఆ తర్వాత రిజ్వాన్ 46, షకీల్ 76 జోడీ నాలుగో వికెట్‌కు 87 పరుగులు జోడించి సవాల్‌విసిరింది. తర్వాత రిజ్వాన్, షకీల్ ఇద్దరూ 22 పరుగుల వ్యవధిలో ఔట్ కావడంతో 198 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయి పాక్ ఒత్తిడిలోపడింది. తర్వాత అజహార్ ఆలీ, ఆఘా సల్మాన్‌లు జాగ్రత్తగా ఆడినట్లే కనిపించినా తర్వాత తడబడ్డారు. చివరిరోజుచివరి సెషన్‌లో ఇంగ్లండ్‌పేసర్లు అద్భుతంగా బౌలింగ్‌చేసారు. బ్యాటింగ్ పిచ్‌పై బంతిని ఇరువైపులా స్వింగ్ రాబట్టి ఫలితం సాధించారు. ఇంగ్లండ్ జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. ఆ జట్టు ప్రధానపేసర్లు ఆండర్సన్, రాబిన్సన్ తలో నాలుగు వికెట్లు తీసి పాక్‌జట్టు పతనం శాసించారు. పాక్ గడ్డపై ఇంగ్లండ్‌కు ఇది కేవలం మూడో టెస్టుమ్యాచ్ కావడం విశేషం. అత్యంత నిస్సారమైన పిచ్‌పై ఇంగ్లండ్ సాహసంచేసి విజయం సాధించింది. పది వికెట్లకు తగినంతసమయం కావాలనేప్రయత్నంలో గెలుపును పణంగా పెట్టేందుకు సిద్ధం అయ్యారు. అనుకున్న సమయంలో చివరి వికెట్‌ను నేలకూల్చి గెలుపుసంబరాల్లో మునిగిపోయారు. నరాలుతెగే ఉత్కంఠమధ్య పాకిస్థానీ ప్రేక్షకులు ఓటమి భారంతో తల్లడిల్లారు.

# అండర్19 జట్టుకెప్టెన్‌గా షెఫాలీవర్మ



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల అండర్19 ప్రపంచకప్ అరంగేట్రసీజన్‌లో పాల్గొనే భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుకు టీమిండియా యువ బ్యాటర్ షెఫాలీవర్మను అండర్19 మహిళల జట్టు కెప్టెన్‌గా ఎంపికచేసింది. ఇప్పటికే షెఫాలివర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేంట్రం చేసి టి20 ప్రపంచకప్‌కూడా ఆడేసింది. అయితే ఆమె వయసు ఇంకా 19 ఏళ్లుపూర్తికాకపోవడంతో బిసిసిఐ అండర్19 జట్టుకు ఎంపికచేసింది. షెఫాలీ మాదిరే సీనియర్ వికెట్‌కీపర్ రిచాగోష్ సైతం జట్టులోస్థానం దక్కించుకుంది. వైస్ కెప్టెన్‌గా శ్వేతా సెహ్రావత్ ఎంపిక కాగా తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిషకు అవకాశం దక్కింది. ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భాగంగా తొలి ఎడిషన్‌లో 16 జట్లు పాల్గొంటాయి. దక్షిణాఫ్రికా వేదికగా 2023 జనవరి 14నుంచి 29వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. గ్రూప్‌డిలో టీమిండియాతోపాటు దక్షిణాఫ్రికా, యుఎఇ, స్కాట్లాండ్‌లున్నాయి. ఒక్కోగ్రూపునుంచి టాప్3లో నిలిచిన జట్లు సూపర్‌సిక్స్ రౌండ్‌లో ఎంట్రీకి ఇస్తాయి. ప్రతిగ్రూపుండి మొదటి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు జనవరి 27న జరగనున్న సెమీఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఈ మెగా టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా వేదికగా ఆ జట్టు అండర్19 జట్టుతో షెఫాలీసేన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టునుకూడా బిసిసిఐ ప్రకటించింది. దక్షిణాఫ్రికాతో టి20కి ఎంపికైన జట్టు షెఫాలివర్మ, శ్వేతా సెహ్రావత్, రిచాగోష్, గొంగడి త్రిష, సౌమ్యతివారి, సోనియా మెహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనం యాదవ్, మన్నత్ కశ్యప్, అర్జనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్ సధు, పలక్‌నాజ్, షబ్నమ్ ఎండి, షికా, నజ్లా, యశశ్రీలున్నారు. ఇక అండర్19 ప్రపంచ కప్‌జట్టులో షెఫాలీ, శ్వేతా సెహ్రావత్; రిచాఘోష్, గొంగడి త్రిష, సైమ్యతివారి, సోనియా మోహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనమ్ యాదవ్; మన్నత్ కశ్యప్, అర్చనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్‌సధు, ఫలక్‌నాజ్, షబ్నమ్ ఎండిలున్నారు.



# వన్డేసిరీస్‌నుంచి పంత్‌ను రిలీజ్‌చేసిన బిసిసిఐ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో తొలివన్డేలో భారత జట్టు వికెట్‌కీపర్‌గా కెఎల్‌రాహుల్ వ్యవహరించాడు. అప్పటివరకూ రిషబ్‌పంత్ ఈమ్యాచ్‌లో ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ టాస్ సమయంలో పంత్ ఆడటంలేదని తేలింది. పంత్‌గురించి తనకు కూడా ముందుగా ఎలాంటి సమాచారం లేదని ఈసందర్భంగా రాహుల్ వెల్లడించాడు. నాక్కూడా ఈ విషయం డ్రెస్సింగ్ రూమ్‌లోనే తెలిసింది. సడెన్‌గా పంత్ ఆడటంలేదని చెప్పారు. తనను రిలీజ్‌చేస్తున్నామని చెప్పారు. ఎందుకు ఏమిటి అనే కారణాలు నాకు తెలీదు. ఈ ప్రశ్నలకు మెడికల్‌టీమ్ అయితే సరైన సమాధానం ఇస్తుందన్నాడు. అదేసమయంలో ఏడాదిగా తాముఎక్కువ వన్డేలు ఆడలేదని, ఆడినవాటిలో తాను నాలుగైదుస్థానాల్లో బ్యాటింగ్‌చేసానన్నాడు. అలాగే వికెట్‌కీపింగ్‌చేసే విషయంలో తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, జట్టు ఎప్పుడు ఆబాధ్యతలు తీసుకోమన్నా తీసుకుంటానన్నాడు. మ్యాచ్‌కుముందు డ్రెస్సింగ్‌రూమ్‌లోనే పంత్ ఆడటంలేదని అందరికీ తెలిసిందన్న రాహుల్ నాకు డ్రెస్సింగ్‌రూమ్‌లో కూడా పంత్‌కనిపించలేదు. ఏమైందని అందరూ అడిగామని, అప్పుడే ఆతడిని రిలీజ్‌చేసినట్లు తెలిసిందని, మేం మ్యాచ్‌పై ఫోకస్‌పెట్టాల్సి ఉన్నందున ఎక్కువగా చర్చించలేదన్నాడు. టాస్‌ముగిసిన తార్వతనే బిసిసిఐ పంత్ ఆడటంలేదన్న ప్రకటన విడుదలచేసింది. మెడికల్‌సమస్య కారణంగా పంత్ ఈ వన్డేసిరీస్ ఆడటంలేదని, టెస్టుసిరీస్‌నాటికి జట్టుతోకలుస్తాడని బిసిసిఐ వెల్లడించింది. ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్ ఉన్నప్పటికీ రాహుల్‌కు కీపింగ్ ఛాన్స్ ఇచ్చారు.

# మూడు నెలల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు నెమ్మదిస్తున్న తరుణంలో ఈ యేడాది నవంబరు నెలకు సంబంధించి భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నవంబర్‌లో సేవల రంగ పిఎంఐ సూచి మూడు నెలల గరిష్టస్థాయికి చేరుకుందని ఓ సర్వే తెలిపింది. నవంబర్‌లో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మాన్యుఫారింగ్ ఇండెక్స్ (పిఎంఐ) వ్యాపార కార్యకలాపాల సూచి 56.4 పాయింట్లకు మెరుగుపడింది. అంతకుముందు అక్టోబర్‌లో పిఎంఐ సూచి 55.1 పాయింట్లుగా నమోదైంది. గత మూడు నెలల్లో కొత్త ఆర్డర్లు వరుసగా 16వ నెలలోనూ గణనీయంగా, వేగవంతంగా పెరగడం, సానుకూల గిరాకీ, అమ్మకాలు ఊపందుకోవడంతో పిఎంఐ సూచి బలమైన వృద్ధిని సూచిస్తోందని సర్వే పేర్కొంది. ప్రస్తుత త్రైమాసికంలో డిమాండ్ పెరగడంతో ఈ రంగంలో



ఉపాధి పెరిగిందని గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. సాధారణంగా పిఎంఐ సూచి 50కిపైగా ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారనే విషయం విదితమే. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని సర్వే పేర్కొంది. గతనెల ఈయేడాది జులై తర్వాత అత్యధికంగా నిర్వహణ ఖర్చులు పెరిగాయని నివేదిక తెలిపింది. రాణా ఖర్చులతో పాటుఇంధన, ఆహార, ప్యాకేజింగ్, ప్లాస్టిక్, విద్యుత్ ఉత్పత్తులకు ఎక్కువ వ్యయం నమోద యినట్లు కంపెనీ వెల్లడించింది.

# ఇక ఔషధాలపై క్యూఆర్ కోడ్: కేంద్రం ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రస్తుతం ఎందులో నైనా నకిలీల బెడద పెరిగిపోతోంది. ఈ నకిలీల బెడద మందుల్లో కూడా ఉంది. ఈ మధ్య చాలా మెడిసన్స్ నకిలీవి వస్తున్నాయి. నకిలీపై



ఉక్కుపాదం మోపడానికి కేంద్రం ఓ నిర్ణయం తీసుకుంది. అదే ఔష ధాలపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఫార్మా కంపెనీలకు ఆదేశాలు జారీచేసింది. మందులపై క్యూఆర్ కోడ్ ముద్రించడం 2023 ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానుంది. ఔషధాలను తయారుచేసే అన్ని ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం ఈ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో మార్కెట్‌లో విక్రయిస్తున్న నకిలీ మందులను నియంత్రించవచ్చని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం కేవలం 300 పెద్ద ఫార్మా కంపెనీలను మాత్రమే తమ మందులపై బార్‌కోడ్‌లు పెట్టాలని కేంద్రం ఆదేశించింది. ఇందులో అల్లెగ్రా, డోలో, ఆగ్మెంటిన్, సారిడాన్, కాల్పోల్, థైరోనార్మ్ వంటి బ్రాండ్ పేర్లు ఉన్నాయి. ఈ తర్వాత క్రమంగా అన్ని కంపెనీలకు విస్తరించాలని నిర్ణయించింది. జూన్ 2022 నెలలో, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంపై వారి అభిప్రాయాన్ని కోరుతూ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అనంతరం ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్ అండ్ కాస్మెటిక్స్ చట్టంలోని రూల్ 96లోని హెచ్2 ప్రకారం, ఇప్పుడు 300 ఔషధ కంపెనీలు తమ ప్రాథమిక, ద్వితీయ శ్రేణిలో బార్‌కోడ్ లేదా క్యూఆర్ కోడ్‌ను ఉంచాల్సింద్సే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచంలోని మధ్యతరగతి, తక్కువ-ఆదాయ దేశాలలో నకిలీ మందుల వ్యాపారం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇది ప్రజల ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావం చూపుతుంది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మందులపై వచ్చే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం వల్ల ఔషధం పేరు, సాధారణ పేరు తెలుస్తుంది. బ్రాండ్‌పేరు, ఫార్మా కంపెనీ పేరు, చిరునామా, డ్రగ్ బ్యాచ్ నంబర్, ఔషధం ఏ రోజు తయారు చేశారు, ఔషధం చివరి గడువు తేదీ, ఫార్మాస్యూటికల్ కంపెనీ లైసెన్స్ నంబర్ తెలుస్తుంది.

# వాణిజ్యం

## చమురు ధరలు పై పైకి

**ముంబై, డిసెంబరు 5:** రష్యా విక్రయించే చమురు ధరలపై జి-7 దేశాలు విధించిన ఆంక్షలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో చమురు ధరల్లో ఒక శాతం మేరకు పెరుగుదల కనిపించింది. ఆసియా ట్రేడింగ్‌లో సోమవారం బ్రెంట్ క్రూడ్ పీపా ధర 86డాలర్లకుపైగానే ట్రేడయింది. ఒకదశలో ఇది 2.4 శాతం వరకు పెరిగి, ఆ తర్వాత తగ్గింది. ఇక వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ చమురు ఫ్యూచర్ 1.1శాతం ధర పెరిగింది. మరోవైపు ఒపెక్ దేశాలు మాత్రం చమురు ఉత్పత్తి పెంచేందుకు సానుకూలంగా లేవు. గతంలో నిర్ణయించిన ప్రకారమే ఉత్పత్తి తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి. దీంతో రోజుకు 20 లక్షల పీపాల చమురు



ఉత్పత్తి కోత పడడం ఖాయమైంది. ఇది ప్రపంచ డిమాండ్‌లో రెండుశాతానికి సమానం. ఒపెక్ చమురు తగ్గింపు నిర్ణయంపై అక్టోబర్‌లోనే అమెరికాలోని శ్వేతసౌధం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒపెక్‌ప్లస్ దేశాలు రష్యాతో కలిశాయని ఆరోపించింది. మరోవైపు చైనాలో ఆందోళనల కారణంగా జీరో కొవిడ్ పాలసీలో మార్పులకు అక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండడం చమురు మార్కెట్‌లో డిమాండ్‌కు కారణమైంది. రెండు రోజుల క్రితమే జీ-7 దేశాలు సమావేశమై రష్యా చమురుకు గరిష్టంగా 60 డాలర్లు చెల్లించాలని నిర్ణయించాయి. కానీ ఒపెక్ నిర్ణయం, చైనాలో మారుతున్న పరిస్థితులు జీ-7 దేశాల నిర్ణయం అమలుకు పెనుసవాలుగా మారనున్నాయి. ఉత్పత్తి తగ్గి, డిమాండ్ పెరిగి రష్యా నుంచి చమురు ఎగుమతి నిలిచిపోతే ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

# అమెజాన్ టార్గెట్ 20వేల మంది ఉద్యోగులు!

**వాషింగ్టన్, డిసెంబరు 5:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరో బాంబు పేల్చింది. టాప్ మేనేజర్లు సహా 20వేల మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. గత నెలలో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభించిన అమెజాన్, కార్పొరేట్, టెక్నాలజీ పని చేస్తున్న సుమారు 10వేల మంది ఉద్యోగులను తగ్గించాలని యోచిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి రెట్టింపు సంఖ్యలో పింక్ స్లిప్ ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు. తాజా నివేదికల ప్రకారం రిటైల్, క్లౌడ్ కంప్యూటింగ్ బిజినెస్ దెబ్బతో రానున్న రోజుల్లో అమెజాన్ ఉద్యోగులపై వేటు వేసేందుకు సన్నద్ధమవుతోంది. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వర్కర్లు, టెక్నాలజీ సిబ్బంది, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా రాబోయే నెలల్లో కంపెనీ అంతటా 20వేల మంది ఉద్యోగులను తొలగించాలని అమెజాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మాంద్యం, ఆదాయల క్షీణత నేపథ్యంలో వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నాట్లు సమాచారం. తొలగించే ఉద్యోగులకు 24 గంటల ముందు నోటీసు జారీచేయడంతో పరిహార ప్యాకేజ్‌ను సెటిల్ చేయనున్నారు. మెటా, ట్విట్టర్ వంటి టెక్ దిగ్గజాలు లేఆఫ్స్‌కి వెళ్లిన తర్వాత అమెజాన్ కూడా ఉద్యోగులను తొలగిస్తుందని న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. అమెజాన్ 20వేల మంది ఉద్యోగులను తగ్గించినట్లయితే కార్పొరేట్ సిబ్బందిలో 6శాతం తొలగించినట్లు అవుతుంది. తొలగించాల్సిన ఉద్యోగుల సంఖ్యపై ఎటువంటి వివరాలను వెల్లడించకుండా తొలగింపులు జరుగుతున్నాయని నవంబరు 17న సిఇఒ అయిన ఆండీ జాస్సీ ధృవీకరించారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం రోజంతా ఒడుదుడుకుల్లో కొనసాగి చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ స్వల్ప నష్టాల్లో ముగియగా, నిఫ్టీ మాత్రం స్వల్ప లాభాల్లో ముగిసింది. ఉదయం 62,865 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 350 పాయింట్లు నష్టపోయి 62,507 పాయింట్లకు చేరింది. చివరిక 33.90 పాయింట్లు నష్టపోయి 62,834.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా కేవలం 4.90 పాయింట్లు పెరిగి 18,701 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, డాక్టర్



రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 58పైసలు క్షీణించి రూ.81.79 వద్ద స్థిరపడింది. మరోవైపు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడు రోజుల మానిటరీ పాలసీ కమిటీ సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టారు.

# ఐపిఒకు ఆర్ఆర్ కేబుల్!

**ముంబై, డిసెంబరు 5:** స్టాక్ మార్కెట్లకు క్రమంగా ఐపిఒల తాకిడి పెరుగుతోంది. తాజాగా ఆర్ఆర్ కేబుల్ త్వరలో ఇన్వెస్టర్ల కోసం ఐపిఒను తీసుకురానుంది. ఆర్ఆర్ కేబుల్ అనేది ఆర్ఆర్ గ్లోబల్ గ్రూప్ కంపెనీ. ఇటీవల ఈ కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి పత్రాలను సమర్పించింది. ఇప్పుడు ఈ ఐపిఒ ద్వారా సెబి కోట్ల విలువైన ఐపిఒని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఐపిఒ 2023 సంవత్సరంలో వస్తుందని ఆర్ఆర్ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీగోపాల్ కాబ్రా తెలిపారు. ఈ ఐపిఒ 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసకం నాటికి వస్తుందని భావిస్తున్నారు. ఐపిఒ ద్వారా మార్కెట్ నుంచి రూ.11వేల కోట్లు




సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అ ఐపిఒ వచ్చే యేడాది అక్టోబరు-నవంబరు 2023లో వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం కంపెనీ వచ్చే యేడాది మే నాటికి అన్ని పత్రాలను మార్కెట్ రెగ్యులేటర్‌లకు సమర్పించనుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయాలు రూ.4,800 కోట్లు కావడం విశేషం. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం 25శాతం పెరగవచ్చు. అనేక రాష్ట్రాల్లో ఆర్ఆర్ కేబుల్ వ్యాపారం కొనసాగుతోంది. గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానాలో ఈ కంపెనీకి ఎక్కువగా ప్రెసెన్స్ ఉంది. ఈ కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో తన వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటోంది.

a Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at thire printing Press and Warangal cross Road, Edulapuram, Khammam-507003, Ponees:253535, RNI No. 10685/02, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.H/SD/337/12-14 **postal liance :L/R NP KHM-8/12-14.**

# గ్రీవెన్స్‌డే ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించండి

## అదనపు కలెక్టర్ స్నేహలత

**ఖమ్మం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

గ్రీవెన్స్‌డే ధరఖాస్తులను అధికారులు గ్రీవెన్స్‌డే ధరఖాస్తులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని స్ధానిక సంస్ధల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డేను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్‌తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామానికి చెందిన సరస్వతి భూమిరాజు, వృద్దాప్య పెన్షను పొందుటకు వేలిముద్రలు పడటం లేదని, కళ్ళు కనిపించడం లేదని, ప్రత్యామ్నాయానికి కోరగా, డీఆర్డీవోని తగు చర్యకై స్ధానిక సంస్ధల అదనపు కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం సిరిపురం గ్రామం నుండి గుండ్ల ఉషారాని తనకు ఆయా ఉదోనయగం ఇప్పించుటకు కోరగా, అదనపు కలెక్టర్ జిల్లా సంక్షేమ అదికారికిపరిశీలనకై ఆదేశించారు. వేంసూరు మండలం దుద్దేపూడి గ్రామం నుండి సీఆర్పీఎఫ్ జవాన్ జంజునూరు రఘు, తనకు సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి గ్రామ రెవిన్యూ సర్వే నెం. 132/అం/అ/3లో 5ఎకరాల వ్యవసాయ భూమికి ఇబ్బందులు కలిగించి తనకు అన్యాయం చేస్తున్నట్లు, న్యాయం చేయాలని కోరగా, సత్తుపల్లి తహాశీల్దార్‌ను తగు చర్యలకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం కవిరాజ్‌నగర్,



డివిజన్ 11, రోడ్ నెంబ 9లో ఒక పురాతన ఇంట్లో దాదాపు 45సంవత్సరాలు 75అడుగుల పెద్ద చెట్టు ఉందని, దాని కొమ్మలు భారీగా పెరిగి మనుషుల మీద పడడం జరుగుతుందని, ఇంటి ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరిందని, ఇంటి యజమాని పట్టించుకోవడం లేదని, కానీ వాసి టీ రాములు దరఖాస్తు చేయగా తగు చర్యలకై మున్సిపల్ కమీషనర్‌ని అదనపు కలెక్టర్ కోరారు. చింతకాని మండలం నాగులవంచలో అడపా బోసు మామిడితోట నుండి 2కిలో మీటర్లు వరకు 2012లో రోడ్డు నిర్మాణం చేశారని, అట్టి రోడ్డు కిరువైపుల కంపలు పెరిగి రోడ్డుపై వెళ్ళడానికి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు కొమ్మినేని అప్పారావు, వెంకటేశ్వరరావులు దరఖాస్తు చేయగా, జిల్లా పంచాయితీ అధికారిని తగు చర్యకై ఆమె ఆదేశించారు. కొణిజర్ల మండలం తనికెళ్ళ నుండి కొర్లకంటి రాణి, దళితుబంధు మంజూరుకు కోరగా, ఇడి, ఎస్సీ కార్పొరేషన్‌ను తగు చర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం గుబ్బకుర్తి నుండి తంబళ్ళ లాజర్ తన పోడు భూమి సర్వే కోసం ధరఖాస్తు ద్వారా కోరగా, తగు చర్యలకై ప్రత్యేక అధికారిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయితీల్లో పనిచేయుచున్న మల్టీ పర్పస్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి మల్టీ పర్పస్ వర్కర్లు కోరగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవోను అదనపు కలెక్టర్ ఆదేశించారు. తనికెల్ల ఎస్సి కాలనీ నుండి రెడపంగి కమలమ్మ తమ ఇంటి ప్రక్కన శిధిలావస్ధలో ఉన్న వాటర్ ట్యాంకు కూలుటకు సిద్దంగా ఉందని చర్యకై కోరగా, తగు చర్యకై జిల్లా పంచాయితీ అధికారిని అదనపు కలెక్టర్ ఆధేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు నుండి కోపూరి రమాదేవి తనకు దళితబందు మంజూరుచేసి, రేడీమెడ్ బట్టలషాపు యూనిట్ మంజూరు చేయగలందులకు ధరఖాస్తు చేయగా, ఇడి ఎస్సీ కార్పొరేషన్‌కు పరిశీలనకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. బ్రాహ్మణపల్లి ఏజీ వైరా మండలం నుండి కన్నెగంటి సాయిరాం తనకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పోలీస్ ఈవెంట్ శిక్షణ ఇప్పించుటకు ధరఖాస్తు చేయగా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని తగు చర్యకై ఆమె ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా అదికారులు పాల్గొన్నారు.

# నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాం

## -ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామానికి చెందిన చెన్నం నాగరాజు కుటుంబాలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్




సోమవారం చిన్నబండిరేవు గ్రామం సందర్శించి మృతుడు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించాడు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ .. బిఎస్పీ అభివృద్ధి కోసం కృషి చేసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాగరాజు కుటుంబానికి ఆ పార్టీ అన్నివిధాల అండగా దండగా ఉంటుందని పిల్లల చదువుల విషయంలో బాధ్యత తీసుకుంటుందని కుటుంబానికి భరోసా ఇచ్చారు. నాగరాజు అకాల మృతి పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు కంచర్ల సింహాద్రి, పొడుతూరి రవీంద్రప్రసాద్, కొప్పుల నారాయణ, కనుకు సాగర్, ధనగం వంశీ, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మడకం ప్రసాద్, కార్యదర్శి వీసంపల్లి నర్సింహారావు, తడికల శివ, సోడి వీరాస్వామి, పాల్గొన్నారు.

# మణుగూరు మండలంలో పర్యటించిన మంత్రి పువ్వాడ

## అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:**

రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి మణుగూరు మండలంలో పర్యటించారు. ఆయన తొలుత మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.2.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. పట్టుదలతో చదువుకోవాలని అన్నారు. అనంతరం మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. మణుగూరు ఆర్టీసీ బస్ డిపో



సందర్శించి పరిశీలించి బస్ డిపో ఆధునీకరణతోటు రూ.4 కోట్ల వ్యయంతో నూతన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, ఆర్డీవో ఆర్.రత్నకళ్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అశ్వాపురం జడ్పీటీసీ సులక్షణ, మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, ఆర్అండ్‌బీ ఈఈ బీమ్లా, డీఆర్డీవో మధుసూదనరాజు, డీపీవో రమాకాంత్, మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో కె.వీరబాబు, ఎంపీవో పీ.వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్, సమితి సింగారం సర్పంచ్ బచ్చల భారతి, మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, బొలిశెట్టి నవీన్‌బాబు, మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

## ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క

**కార్పొరేషన్ ప్రభాతవార్త :**



జిల్లా కాంగ్రెస్‌పార్టీ విద్యార్థి విభాగం (ఎన్ఎస్‌యూఐ)ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ గ్రౌండ్‌లో సీఎల్పి నేత మల్లుభట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులువెగినాటి ఉదయ్ మాట్లాడుతూ..సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజీవ్ మెమోరియల్ జూనియర్ కాలేజ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..విద్యార్థుల సమస్యలపై ఎన్ఎస్‌యూఐ బలమైన పోరాటాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుయడ్లపల్లి సంతోష్. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఓ దశదిన కర్మకు హాజరైన ఆర్‌జేసీ కృష్ణ

**ఖమ్మం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**




ఇటవల విధి నిర్వహణలో మరణించిన అటవీ శాఖ ఎఫ్ఆర్ఓ, ఆర్‌జేసీ కళాశాల పూర్వ విద్యార్థి చలమల శ్రీనివాసరావు దశదిన కర్మకు ఎస్‌బిఐటీ ఆర్‌జేసీ విద్యా సంస్థల అధినేత, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాసరావు చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుఉంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, పగడాల కిషోర్‌లతో పాటు పలువురు టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

## ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత నవీన్‌బబు

**ఖమ్మం విద్యావిబాగం,డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

50వసంతాలు పూర్తి చేసుకుని 51వసంతంలో అడుగుపెట్టిన డ॥ కాటేపల్లి నవీన్‌బాబు జన్మధిన వేడుకలను ఘనంగా ప్రియదర్శిని మహిళల యంత్ర కళాశాలలో అంగరంగ వైభవంగా విద్యార్థులు అధ్యాపకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని కళాశాలల అధినేత డా॥ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తన ముఖ్య లక్ష్యమని అందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిసూనత వారిని ఎన్నో విజయాలు సాధించేలా చేయడమే తన ధ్యేయమని తెలిపారు. ఈ సందర్భంగా వృద్దులకు, శారీరకంగా అంగవైకల్యం కలిగిన వారికి దుప్పట్లను పంపినీ చేశారు. అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్, ప్రిన్సిపల్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, కల్చరర్ ఇన్‌చార్జీ, పాల్గొన్నారు.






# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ



అశ్వాపురం,డిసెంబర్05,ప్రభాతవార్త.

మండలంలో పలు అభివృద్ధిపనులకు సోమవారం రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుతో కలసి శంకుస్థాపనలు చేశారు.మొండికుంటలో ఆయనకు రేగా సైన్యం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.ముందుగా మొండికుంటలో 1.51కోట్ల రూపాయలతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం అశ్వాపురంలో 4.50కోట్ల రూపాయలతో నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక అభివృద్ధికి నిధుల సాధనలో రేగా కృషి మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఎంపీపీ ముత్తినేని సుజాత,జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,మొండికుంట అశ్వాపురం సర్పంచులు మర్రి మల్లారెడ్డి,బానోత్ శారద,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,ఎంపీటీసీ కమటం నరేష్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,ఎస్సీ ఎల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్,భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రత్నకళ్యాణి,తహశీల్దార్ వి సురేష్‌కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లా, డీఆర్‌డీఓ మధుసూదనరాజు,డీపీఓ రమాకాంత్, ఎంపీడీఓ వరప్రసాద్,బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడను ఘనంగా సన్మానించిన దోసపాటి బ్రదర్స్

అశ్వాపురం,డిసెంబర్05,ప్రభాతవార్త.



రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పినపాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపసనలు చేసి పర్యటించారు.పర్యటనలో భాగంగా అశ్వాపురంలోని దోసపాటి నివాసానికి చేరుకున్న పువ్వాడను శ్రీశివకామేశ్వరి ట్రేడర్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు,దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్లు నాగేశ్వరరావు, పిచ్చేశ్వరరావు,రాము శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు,మణుగూరు జెడ్‌పీటీసీ పోశం నర్సింహారావు,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో 6గురు వ్యక్తులు రిమాండ్

అశ్వాపురం,డిసెంబర్05,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంటలో గతంలో ట్రాక్టర్ కల్టివేటర్ దొంగతనం కేసులో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులను సోమవారం సీఐ సీహెచ్ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సై సముద్రాల జితేందర్ అరెస్టుచేసి మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.ఇకముందు దొంగతనాలకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

## పొంగులేటి ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

పినపాక ప్రభాతవార్త:

మాజీ ఎంపీ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫ్లెక్సీలను ఈ బయ్యారం క్రాస్ రోడ్ కూడలిలో ఏర్పాటు చేయగా గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారని పొంగులేటి అభిమాని టిఆర్ఎస్ నాయకులు స్థానిక ఇ బయ్యారం గ్రామానికి చెందిన ఉడుముల రవీందర్‌రెడ్డి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గత కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లుతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని, ఆదివారం రాత్రి గుర్తు తెలియన వ్యక్తులు ఆ ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని ఉడుముల రవీందర్‌రెడ్డి ఇ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలు ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ఫిర్యాదు తీసుకున్న పోలీసులు ఘటనపై విచారణ చేపడతామని తెలిపారు.

## సీతాకాలం జాగ్రత్తలపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4 గని వద్ద శ్రీదుర్గా ఓబీ కంపెనీ కార్మికులకు రక్షణ, సీతాకాలం జాగ్రత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ మాలోతు రాముడు కార్మికులకు సీతాకాలం జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌వీ సతీష్, టి.ఉదయ్‌కుమార్, నాసర్‌పాషా, నాగేశ్వరరావు, ధీరజ్, ఫణి, అవినాష్ పాల్గొన్నారు.

## సాయిదుర్గా లాడ్జి ప్రారంభించిన మంత్రి పువ్వాడ, ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:



మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న సాయిదుర్గా లాడ్జిని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుల చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బొడ్లపాటి వెంకన్న, దోసపాటి వెంకటేశ్వరరావు, దండా రాధాకృష్ణ, పీవీ చారి, గోవర్ధన్, బేతంచర్ల వెంకటేశ్వర్లు, మండల, పట్టణ టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ మహాజన సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:



రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి మణుగూరు పట్టణంలో 2023 నూతన సంవత్సర కమ్మ మహాజన సేవా సంఘం క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, కుడితిపూడి వెంకటేశ్వరరావు, దండా రాధాకృష్ణ, పుచ్చకాయల శంకర్, యార్లగడ్డ లక్ష్మయ్యచౌదరి, చెన్నకేశవులు, మల్లిడి లోకేశ్వరరావు, యలమాటి పూర్ణచందర్‌రావు, దొడ్డపనేని రాంగోపాల్, దొడ్డ తిరుపతి, పోశం భాస్కర్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, అడపా అప్పారావు, నామా వెంకటేశ్వరరావు, బి.రవి, రమణ, కందుల కృష్ణార్జునరావు, నాదేండ్ల ముత్యాలరావు, ప్రసాద్ పాల్గొన్నారు.



## యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా బి.కిషోర్‌సింగ్, ఎం.కృష్ణ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:



జిల్లా టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా బి.కిషోర్‌సింగ్, ఎం.కృష్ణలను జిల్లా మహాసభల్లో ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు. మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ నందు నిర్వహించిన జిల్లా 4వ మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బి.కిషోర్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.కృష్ణ, ఉపాధ్యక్షులుగా వి.వరలక్ష్మి, బి.మురళీమోహన్, కోశాధికారిగా ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులుగా ఎం.వెంకటేశ్వర్లు, స్వర్ణజ్యోతి, హత్తిరాం, రాజయ్య, శ్రీనివాస్, రాము, జయరాజ్, కృష్ణారావు, గంగాధర్, పద్మారాణి, తావూర్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహా సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సాంప్లింగ్ మజ్దూర్ పోస్టులకు పరీక్ష

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పైలట్ కాలనీ ఎంవీటీసీ కార్యాలయం నందు సోమవారం ఏరియాలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి అంతర్గత ఉద్యోగులకు క్వాలిటీ విభాగంలో సాంప్లింగ్ మజ్దూర్ పోస్టులకు రాత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి సీల్డ్ కవర్ ఓపెన్ చేసి పరీక్ష నిర్వహణ ప్రక్రియ ప్రారంభించారు. ఏరియాలో 81 మంది అభ్యర్థులకు గాను 62 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు, పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల జాబితాను జీఎం ఆఫీసు నోటీసు బోర్డులో పెట్టినట్లు ఏరియా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, రవి శ్రీనివాస్, లక్ష్మణ్, సింగు శ్రీనివాస్, రాజు, ఠాగూర్, అఫ్రిన్‌నాజ్, కళ్యాణి, శ్యామ్, కృష్ణమోహన్, వేణు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు కల్పించాలి

**-మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ,**

**సామాజిక కార్యకర్త కర్నె రవి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:

మణుగూరు మున్సిపాలిటీని పంచాయతీగా మార్చి ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. మణుగూరు మున్సిపాలిటీలో 5వ రోజు సోమవారం పాదయాత్రలో భాగంగా శేషగిరినగర్, భగత్‌సింగ్ నగర్‌లో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సి పాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలని అనేక వినతులను ప్రజలు అందజేస్తున్నారని, తమకు 100 రోజుల పని కల్పించాలని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారని అన్నారు.సమస్యలే ప్రధాన ఎజెండగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నాగార్జున రెడ్డి, కమటం భాస్కర్, బండి జగదీష్, సాంబశివరావు, సీతారాములు, పాల్గొన్నారు.

# సంధాని మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటు





**గుండాల, ప్రభాతవార్త :** ఉమ్మడి గుండాల మండలంలో ప్రజాసమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తూ అందరితో కలివిడిగా ఉంటూ సామాన్య కార్యకర్త నుండి జిల్లాస్థాయికి ఎదిగిన సంధాని మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటని ములుగు ఎంఎల్ఏ సీతక్క, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాష, టిడిపి రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి ఆరిఫ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఎన్‌డి రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు, ప్రతిఘటన రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ప్రజాపంథా శంకరన్నలు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభ తోలెం మల్లయ్య అద్యక్షతన జరిగింది. ముందుగా సంధాని చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉంటూ గుండాల ఎంపిటిసిగా ఎన్నికై ప్రజలతో మమేకమై ఉంటూ హఠాత్ మరణం కుటుంబ సభ్యులనేకాదు ఈ ప్రాంత ప్రజలను ఎంతగానో బాధించిందన్నారు. ఈ కార్యక్రమం లో భీమన్న, పోశం, మాధవిలత, రామచంద్రారావు, ముద్రగడ వంశీ, అజయ్, రమేశ్, బండి పుల్లయ్య, టి నాగరాజు, చిన్న రాజన్న, యుగేందర్, రామ్మూర్తి, జె సీతారామ య్య, తోలెం సాంబయ్య, అప్పారావు, నర్సింహులు, మధు తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేసే డైలీ వేజ్ వర్కర్ల సమస్యల పరిష్కరించాలని ఇల్లెందు మండలం రొంపేడు ఆశ్రమ పాఠశాల పీజీ హెచ్ఎం లావుడ్యా రవి ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌కి వినతి పత్రం పంపినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న గిరిజన విద్యార్థులకు వంట చేసి పెడుతూ వారి సంక్షేమానికి పెద్దపీట పునాధులు వేస్తూ వేతనం ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయంలో ఉంటూ గత నెల రోజులుగా తాము విధులు నిర్వహిస్తున్న పాఠశాలల ముందే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ వారికి ఎలాంటి భరోసా ప్రభుత్వం ఇవ్వక పోవడం, ఎవరూ స్పంచి ముందకు రాక పోవడంతో సతమతమవుతూ వారి కుటుంబ సభ్యులు కూడా ఆంధోళన చెందుతున్నారని తెలిపారు. నెలనెలా వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల ప్యానల్ గ్రేడ్ హెడ్మాస్టర్, ఐటీడీఏ పీజీహెచ్ఎంల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున తాము ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని తెలిపారు. డైలీవేజ్ వర్కర్లకు ప్రభుత్వం భరోసా కల్పించాలని, గిరిజన ప్రాంతాల్లో, మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న వారికి ఒకే విధంగా వేతనాలు ఇప్పించాలని, కోరుతూ ప్రభుత్వానికి విన్నవించారు. డైలీవేజ్ వర్కర్లతో పాటు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు కూడా ప్రతినెల వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రసాయన ఎరువుల వాడకంతో భూసారానికి నష్టం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన లేక అధిక మొత్తంలో రసాయన ఎరువుల వినియోగం చేస్తున్నారని దీనితో భూసారానికి నష్టం ఏర్పడుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మండలం సుదిమళ్ల రైతువేధికలో సోమవారం ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం జీవించేందుకు ఆహారం, పంట పండించేందుకు నేల కావాలని, అలాంటి నేలకు మనం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ప్రపంచంలో మూడొంతుల నీరు, ఒక్కొంతు మాత్రమే భూమి ఉందని, అలాంటి నేలను బంగారంలా చూసుకోవల్సిన మనం చేతులారా నాశనం చేసుకుంటున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేదం అమలు చేస్తున్న వాటి వాడకం ఎక్కువైందని, తరాల భవిష్యత్ నాశనం అవుతుందన్నది గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో ఏడీఏ వాసవీరాణి, ఏవో సతీష్, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, ఆత్మకమిటీ ఛైర్మన్ బావ్‌సింగ్, రైతుబంధు కమిటీ సభ్యుడు పులిగండ్ల మాధవరావులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆత్మకమిటీ ఛైర్మన్ బావ్‌సింగ్‌ను శాలువాతో సన్మానించారు.

## నేటి నుంచి ఇల్లెందులో ఖమ్మం రీజియన్ లెవల్ ఇగ్నైట్ ఫెస్ట్

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఖమ్మం రీజియన్ లెవల్ గిరిజన గురుకుల విద్యాలయ సంస్థల ఇగ్నైట్ ఫెస్ట్ తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల సుదిమళ్లలో ఈనెల 6,7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్‌లో రీజియన్ నుంచి 14 కళాశాలలు, 12 పాఠశాలల నుంచి 18 విభాగాలలో, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ స్థాయిల్లో సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈనెల 6న ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం ఏపీవో ఆర్సీ డేవిడ్ రాజ్ చే నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజులు ప్రత్యేక అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

## రూ.లక్ష ఎల్‌వోసీ చెక్కు అందజేత



**ఇల్లెందు, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని గర్ల్లా మండలం రాంపురం గ్రామానికి చెందిన ఎం.ఉపేందర్‌కు రూ.లక్ష విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌వోసీ చెక్కును సోమవారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యక్తిగత కార్యదర్శి బానోత్ వీరభద్రం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌వోసీ చెక్కును అందించామన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్యయత్నం

**కామేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** కట్టుకున్న భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది పురుగుమందు సేవించి భర్త త్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన నీలం రవి (36)కు 17సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. భార్యభర్తలకు మనస్పర్ధలు రావడంతో భార్య గత 5ఏళ్ళ క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది. భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపం చెంది మద్యానికి బానిసై ఆదివారం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. దీంతో స్థానికులు 108లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుడి సోదరుడు నీలం ఉపేందర్, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ తెలిపారు.






## రైతులు జీవ సంబంధమైన ఎరువులను వాడాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** రైతులు జీవ సంబంధమైన ఎరువులను వాడాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య రైతులకు సూచించారు. సోమవారం ప్రపంచ మృతికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు పంచాయతీలోని రైతు వేధికలో నిర్వహించిన సదస్సులో ఆయన హాజరై మాట్లాడారు. రైతులు జీవ సంబంధమైన పురుగుమందులు వాడాలని సేంద్రియ ఏరువులను మర్చిపోయి అధిక దిగుబడులను ఆశించి రసాయన ఎరువులను, భూమికి అందించడం వలన భూమి నిర్సారము అయి రాబోయే తరాలకు హాని కలుగుతుందని దానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని, సేంద్రియ ఎరువులైన పశువుల పెంట, కోళ్లపెంట, వేప చెక్క, వేరుశనగ చెక్కతో పాటు జీలుగు, పిల్లిపెసర, జనుములు వేసుకున్నట్లైతే భూమికి బలంపెరుగుతుందన్నారు. ముందుగా జీవ సంబంధ ఎరువులు, పురుగు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ వాసవిరాణీ, మండల రైతుబంధు కోఆర్డీనేటర్ లక్కినేని శ్యాం, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కంకణాల విజయ, వైస్ యంపీపీ ఉండేటి ప్రసాద్, ఏవో అన్నపూర్ణ, ఏఈవో శ్రావణి, ఎటిఎం ప్రవీణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత పోషకాహారంపై ఆశ కార్యకర్తలకు అవగాహన



**టేకులపల్లి, ప్రభాతవార్త::** మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఆశ కార్యకర్తలకు గర్భిణి స్త్రిలలో రక్తహినత, పోషకాహారాలపై సోమవారం స్థానిక వైద్యాధికారి మెంతెన విద్యాసాగర్ అవగాహన కల్పించారు. గర్భిణి స్త్రీలలో రక్తహీనత, పోషకాహారలోపాలను నివారించడానికి త్వరలో పంపిణి కానున్న కెసిఆర్ న్యూట్రిషనల్ కిట్‌ల గుంరించి, అసాంగిక వ్యాధులైన రక్తపోటు, షుగర్, క్యాన్సర్ తదితర వ్యాధజగ్రస్తులను సకాలంలో గుర్తించడం, చికిత్సను అందించడం తదితర వ్యాధులపై ప్రజలలో అవగాన కల్పించాలని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి చేతన్, సూపర్‌వైజర్ శ్రీకాంత్, కోఆర్డినేటర్ రామ్‌ప్రసాద్, పబ్లిక్ నర్స్ సత్యవతి, సూపర్‌వైజర్లు వీసం శకుంతల , పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దిశ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో సోమవారం జరిగిన దిశ కమిటీ సమావేశంలో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత, జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రభుత్వ అధికారులు దిశ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటిపన్నులు కట్టకపోతే రేషన్ బంద్

## - జగ్గారం పంచాయతీలో వింత ప్రచారం- గిరిజన గ్రామాలలో పంచాయతీల డిమాండ్

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :** గిరిజన గ్రామాలలో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంటుందని వార్తలు వస్తున్నప్పటికీ పంచాయితీలో ఇంటిపన్నులు తప్పనిసరిగ్గా చెల్లించాలంటూ గ్రామాలలో వింతగా ప్రచారం చేట్టారు. సోమవారం సాయంత్రం సమయంలో పంచాయితీ ట్రాక్టర్‌పై మైక్ ప్రచారం చేస్తూ గిరిజనులను భయాందోళనకు గురిచేస్తున్నారంటూ గిరిజన నాయకులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

'ఇంటిపన్నులు చెల్లించకపోతే - రేషన్ బియ్యం నిలిపివేస్తామని' పంచాయితీ ద్వారా ప్రచారం చేస్తుండటంతో అక్కడి గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ సీనియర్ గిరిజన నాయకుడు కారం శ్రీరాములు స్పందిస్తూ ప్రభుత్వానికి అమాయక గిరిజనులు చెల్లించే ఇంటిపన్నులే ఆదాయానికి తక్కువయ్యాయా అంటూ ఆగ్రహించారు. రైతులకు సునాయసనంగా అందిస్తున్న ఎకరానికి 10వేల రైతు బంధు కంటే కూడా గిరిజనుల ఇంటిపన్నులే ముక్యమా..? అంటూ ప్రశ్నించారు. ప్రతతి పల్లెలో డబుల్‌బెడ్ రూం నిర్మాణాలు చేపడతామని బూటకపు మాటలతో ప్రభుత్వాన్ని దక్కించుకున్నదే కాక, ఇళ్ళులేని నిరుపేద గిరిజనులు ,గుడిసెలలో నివాసాలు ఉంటే వారి వద్ద ఇంటిపన్నులు వసూలు చేస్తున్నదే కాకుండా, మరలా ఉచితంగా అందించే రేషన్ ను నిలిపివేస్తామని పంచాయితతీ పాలకులు బెదిరించడం సక్రమమేనా...? అన్నారు. అసలు రేషన్ నిలిపివేయాలని ఏ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారో, కలక్టర్ ఆదేశాలు ఏమైనా ఉన్నాయా...? అంటే గ్రామ సభల ద్వారా ప్రజలకు బహిర్గతం చేయకుండా ప్రచారాలతో గిరిజన ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. అమాయక గిరిజనుల వద్ద కాకుండా మోతుబరి రైతుల వద్ద, పక్కా భవనాల ఇంటి యజమానుల నుండి బకాయిలు లేకుండా ఇంటిపన్నులు సక్రమంగా వసూళ్ళు చేయగలిగితే పంచాయితీ అభివృద్ధి చాలా బాగుంటుంది, కానీ కూలీ పనులపై అధారపడే గుడిసె నివాసీయుల వద్ద పంచాయితీ అధికారుల హుకుం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయితీ అదికారులు ముందుగా నోటీసులు జారీ చేసి ఆ తర్వాత చర్యలు చేపట్టాలని కోరారు.

## శివాలయాలలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శివాలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గల శివాలయంలో, కోనేటిబజార్‌లోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో, శిరిడిసాయిబాబ దేవాలయంలో గల శివాలయం, వినాయకపురంలో గల యంత్రరాజ సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి పూజలు చేశారు. స్థానిక కోనేటి బజార్‌లో గల అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామునుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.



# నేల తల్లి ప్రాధాన్యతను చాటుతూ భారీ ర్యాలీ

## భూసారం పెంపుదలపై ప్రయోగాత్మకంగా అన్నదాతలకు అవగాహన

### ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం

**కామేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, మద్దులపల్లి, ముచ్చర్ల, పొన్నెకల్, కొత్తలింగాల రైతు వేదికలలో ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా మండల వ్యవసాయాధికారి బి తారాదేవి సారధ్యంలో రైతులతో సోమవారం సమావేశాలు నిర్వహించి భూసారం పెంపుదలకు



రైతులకు అవసరమైన పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల



హన్మంతరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ విస్తరణాధికారులు పి వేదిత, కే ప్రతిభ, ఎస్‌కే మున్ని, జి ఉష, బి మహేష్, బి జగదీశ్వర్, రైతులు పోలూరి రామచంద్రయ్య, భద్రం, నల్లమోతు సుధాకర్, కొర్ర శంకర్, యలమద్ది అప్పారావు, బండి శ్రీనివాస్, కర్నాటి ముత్తయ్య, ఏపూరి వెంకటేశ్వర్లు, బోడ కళ్యాణి, బానోత్ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భూసారం పెంపుదలకు రైతులు సలహాలు, సూచనలు ఇచ్చారు. సేంద్రియ ఎరువులు వాడి భూసారాన్ని పెంపొందించుకోవాలని, పచ్చిరొట్ట ఎరువులను వాడి భూమి సారం పెంపొందించవచ్చునని, జీవన ఎరువులు వాడి మొక్కలకు పోషకాలను అందుబాటులో తీసుకొని రావచ్చునని, పంట అవశేషాలను కాల్చి వేయకుండా నెలలోనే కలిపి వేయటం వల్ల భూమిలో సేంద్రియ యర్బనం పెరుగుతుందని, పప్పు దినుసుల పంటలతో పంట మార్పిడిని చేయడం వల్ల నేల



సారవంతంగా మారుతుందని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేసుకోవాలని, మల్చింగ్ చేయడం వలన నెలలోని తేమను పట్టి ఉంచే గుణం పెంపొందించబడుతుందని, దీనివల్ల నేల కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప మహాపడిపూజ

**కామేపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగ 32వ రోజు తాళ్ళగూడెం గ్రామానికి చెందిన నల్లమోతు రామారావు వారి ధర్మపత్ని ఉషారాణి వారి కుటుంబ సభ్యులు సోమవారం భక్తిశ్రద్దలతో కామేపల్లి పీఠం వద్ద మహా పడిపూజ నిర్వహించారు. తంగెళ్ళపల్లి తిరుపతయ్య గురుస్వామి, కన్నమాల రాంబాబు స్వామి, భాగం రామారావు గురుస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు గురుస్వామి, కామ వెంకటేశ్వర్లు గురుస్వాముల ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. అనంతరం నల్లమోతు దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఈ పడిపూజ కార్యక్రమంలో దుంపటి ఉపేందర్‌స్వామి, బంజరా వెంకన్నస్వామి, నిఖిల్‌స్వామి, రాజేష్‌స్వామి, హీరాలాల్ స్వామి, బంజరా వెంకన్నస్వామి, కాలు స్వామి, నల్లమోతు రంగా పాల్గొన్నారు.




## ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని మందలపల్లి, నాగుపల్లి, పట్వారిగూడెం, మల్కారం క్లష్టర్ పరిధిలోని రైతువేదికలలో పలు అవగాహన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి సోయం ప్రసాద్ మాట్లాడుతూ ప్రంచ మృత్తిక దినోత్సవం జరుపుకోవడం అనగా మనం మన భావితరాలకు ఆరోగ్యవంతమైన సారవంతమైన భూమిని అందజేయాలని రైతులకు తెలిపారు. ప్రృతి వ్యవసాయం ద్వారా పంటలను పండించడం వలన భూమి కలుషితం కాదని తెలిపారు. ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు. వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎరువులను, పురుగు మందులను విచక్షణా రహితంగా పంటలకు స్ప్రేచేయకూడదని, జీవ సంబంధమైన ఎరువులు వాడాలని తెలిపారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్‌బాబు, ఉద్యాన శాఖ అధికారి సందీప్, అభ్యుదయ రైతు దేవరపల్లి హరికృష్ణ, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు దారా యుగంధర్, సర్పంచ్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం దీప్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పరిశోధన స్థానం ఆధ్వర్యంలో మృత్తికా దినోత్సవం



**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఉద్యాన పరిశోధన స్థానం అశ్వారావుపేట ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని నిర్వహించారు. నేల ఆహారానికి ఆధారం అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా మృత్తికా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి చర్చించారు. మితిమీరిన రసాయన ఎరువులు వాడకం తగ్గించడం, సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడకం, పచ్చిరొట్ట ఎరువులు వాడకం, పంట మార్పిడి చేయడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా ఏవిధంగా మృత్తిక(నేల) ఆరోగ్యంను కాపాడచ్చునో చర్చించారు. అదే విధంగా నేల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ విజయకృష్ణ, కట్టా సుబ్బారావు, నరేందర్, ప్రసాద్, ఉద్యాన పరిశోధన స్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావును పరామర్శించిన మదన్‌లాల్

**వైరా, డిశెంబర్05, ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో చెరుకూరి శ్రీనివాసరావు వెన్నుముక సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న వైరా మాజీశాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సోమవారం చెరుకూరి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు హనుమంతరావు, మెదరమెట్ల శ్రీనివాసరావు, యంద్రాతి గోపాలరావు, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి , కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సారవంతమైన నేలలపైనే మానవ మనుగడ

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 5*

నేటి సమాజంలో మానవాళి సంరక్షణ కోసం సారవంతమైన నేలలపైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని మండల వ్యవసాయాదికారి కె ఉమామహేశ్వరరెడి,ఎడిఎ సతీష్ అన్నారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సింగరేణి మండలం మాణిక్యారం రైతు వేదికలో ప్రపంచ మృత్తికా దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పంటలు పండించే నేలలు సారవంతంగా ఆరోగ్యకరంగా ఉంటే మొక్కలకు అన్ని రకాల పోషకాలు అందుబాటులో ఉండి తక్కువ పెట్టుబడితో రైతులు అదిక దిగుబడి సాగించవచ్చన్నారు



భూసారాన్ని పెంపొందించటానికి పశువుల ఎరువులు పచ్చిరొట్ట వానపాములు ఎరువులు వినియోగిస్తే భూమిలో సూక్ష్మ పోషకాల లభ్యత అధికంగా ఉంటుందన్నారు. ప్రదానంగా రైతులు పంటల మార్పిడి విధానాన్ని అనుసరించటం తోపాటు భూ సార పరీక్షలకు అనుగుణంగా సాగుచేస్తే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. రసాయన ఎరువుల వినియోగం అధికంగా ఉండటంతో భూములు నిస్సారమై బీడు భూములుగా మారుతున్నాయన్నారు. ఎన్నో మార్పులను వ్యవసాయ రంగంలో వచ్చాయని రైతు వేదికల ద్వారా అందిస్తున్న వ్యవసాయ పద్దతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు, మాణిక్యారం సర్పంచ భూక్యా రంగారావు, అడపా పుల్లారావు, ఈసాల నాగేశ్వరరావు, బద్దూలాల , ఈదర కోటేశ్వరరావు పాల్గొన్నారు.




## రసాయన ఎరువుల వాడకంతో తగ్గిపోతున్న భూసారం

*కారేపల్లి, డిసెంబర్ 5*



రైతులు పంటసాగు పద్దతిలో అధికంగా రసాయన ఎరువులు వినియోగించటంతో భూసారం తగ్గిపోయి భూములు నిర్వీర్యంగా మారుతున్నాయని మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్ అన్నారు. సింగరేణి మండలం రొట్టమాకురేవు వద్ద గల రైతువేదికలో సోమవారం ప్రపంచ మృత్తికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మనిషి మనుగడకు అవసరమైన భూ ఆరోగ్యాన్ని కర్తవ్యంగా స్వీకరించాలనేది నిపుణుల మాట అన్నారు. 2013లో ఐక్య రాజ్యసమితి డిసెంబర్ 5ను ప్రపంచ మృత్తికా దినోత్సవంగా నిర్వహిసు _న్నారన్నారు. నేడు ప్రదానంగా మట్టిపై అవగాహన పెంపొందించటానికి ఆరోగ్యవంతమైన పర్యావరణ వ్యవస్థ మానవ సంక్షేమాన్ని నిర్వహించటం ఈ కార్యక్రమం ప్రదాన లక్ష్యమని చెప్పారు రైతు వేదికల్లో నేల సంరక్షణ భూ సారాన్ని పెంపొందించటం, రైతులు పాటించాల్సిన పద్దతులను రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రకాశం, గుగులోతు భేబి పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక



*వైరా,డిశెంబర్05,ప్రభాతవార్త:*

జాతీయ బిసి సంక్షేమ సంఘం వైరా మండలం సమావేశంలో వైరా మండల అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కమిటీ, డివిజన్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి పిండిప్రోలు రామ్మూర్తి హాజరై మాట్లాడుతూ జిల్లాలో బిసి కార్పొరేషన్ రుణాలు, బిసి విద్యార్థులకు స్టైంఫండ్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకదాని శ్రీనివాస్, పొట్టపల్లి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి బొమ్మిడాల శ్రీనివాసరావు, మైనార్టీ అధ్యక్షులు షేక్ పాషా పాల్గొన్నారు.

## బ్రహ్మంకు నివాళులు అర్పించిన మదన్‌లాల్



*వైరా,డిశెంబర్05,ప్రభాతవార్త:*

వైరా 8వ వార్డులో అనుమోలు బ్రహ్మం మరణించిన వార్త తెలుసుకున్నమాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బ్రాహ్మణపల్లి వెళ్లి అనుమోలు బ్రహ్మం భౌతికఖాయం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రహ్మం కుమారులు రాము, సైదులును పరామర్శిం చారు. నివాళులు అర్పించిన వారిలో మేదరమెట్ల శ్రీనివాస్‌రావు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, యంద్రాతి గోపాలరావు, మొల దుర్గాప్రసాద్, దొంతెబోయిన చింతయ్య, కొమ్ము సైదులు పాల్గొన్నారు.

## కొండబాల సతీమణి రాజేశ్వరి మృతి
### రేపు కొండకొడిమలో అంత్యక్రియలు

*వైరా,డిశెంబర్05,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, వైరా మండలం కొండకొడిమ గ్రామ నివాసి కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరి సోమవారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించారు. రాజేశ్వరి మరణవార్తతో కొండకొడిమ గ్రామంతో పాటు వైరా మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బుధవారం కొండకొడిమ గ్రామంలో కొండబాల రాజేశ్వరి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ అంత్యక్రియలకు రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.

## గుడి నిర్మాణానికి వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 5*

కారేపల్లిలో నిర్మాణంలో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నిర్మాణానికి సింగరేణి ఎంపిటిసి దంపతులు జడల వసంత వెంకటేశ్వర్లు రూ. 10,116 నగదును సోమవారం నిర్వహణ కమిటికి అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సబ్యులు తుమ్మోజు రామ్మూర్తి, వేములూరి కోటాచారి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు భవిత కేంద్రం విద్యార్థిని

*వైరా,డిశెంబర్05,ప్రభాతవార్త:*



వైరాలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతూ పాఠశాల ఆవరణలోని భవిత ప్రత్యేక అవసరాలు గల కేంద్రంలో స్పీచ్ థెరపి, ప్రత్యేక విద్య నందు ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థిని తేజావత్ సిరివెన్నెల రాష్ట్రస్థాయి కళోత్సవ్ పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల6,7 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో సిరివెన్నెల వోకల్ మ్యూజిక్ క్లాసికల్ అనే అంశంలో తన ప్రతిభను ప్రదర్శించనుంది. సిరివెన్నెల పుట్టుకతోనే మైల్డ్ కేటగిరికి సంబంధించిన మానసిక వైకల్యంతో బాధపడుతుంది. అయినప్పటికీ వైరా భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు రవి, అజితలు సిరివెన్నెలలోని సామార్థాలని గుర్తించి మంచి శిక్షణని అందించారని ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు వారిని ప్రశంసించారు. చిన్నారి సిరివెన్నెలను బాలికల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శాంతకుమారి పిఎస్.ప్రధానోపాధ్యాయురాలు ఎం.స్వప్న అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినందుకు సిఎంవో రాజశేఖర్‌కి ప్రత్యేక ఉపాధ్యాయులు టి.రవికుమార్, వి.అజిత కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇస్సాక్‌బాబుకు నివాళులు అర్పించిన మదన్‌లాల్

*వైరారూరల్,డిశెంబర్05,ప్రభాతవార్త:*



వైరా మండలం రెబ్బ వరం గ్రామంలో ఇటీవల అనారో గ్యంతో మరణించిన మొండెం ఇస్సాక్‌బాబు దశ దిన కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇస్సాక్‌బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మదన్‌లాల్ వెంట మొండెం క్రిష్ణంరాజు, దొంతెబోయిన శ్రీనివాస్‌రావు, పారుపల్లి నాగం, కొత్తా వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి దేవరాజు, మదార్, అప్పం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తలకు యూనిఫాం పంపిణీ



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 5*

గ్రామాలలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు సోమవారం మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతిలు ఆశ దే సందర్బంగా యూనిపాం చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా జడ్పిటిసి మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో గ్రామీణ ప్రాంతాలలో ఆశ కార్యకర్తలు ప్రజలకు అండగా నిలబడ్డారన్నారు. నేడు గ్రామాల్లో విసృతమైన వైద్యసేవలను అందించటంలో ఆశల సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ రోగబాధితులకు మందులను పంపిణీ చేయడంతోపాటు ఆరోగ్య జాగ్రత్తలను తెలుపుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు పద్మ,సుదారాణి,శ్యామల పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల అన్నదానానికి బియ్యం వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 5*

సింగరేణి మండలం గిద్దెవారిగూడెంలో అయ్యప్పస్వాముల అన్నదానానికి తెరాస మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న చేతుల మీదుగా బియ్యం, నగదును సోమవారం అయ్యప్పస్వాములకు అందజేసారు. దేగ ఉపేందర్, కదారి ఉపేందర్‌ల సహకారంతో ఈ వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తిప్పారపు నాగేంద్రబాబు, జర్పల భాస్కర్, దేగల వెంకన్న, కదారి ఉపేందర్, స్వామి, మురళీస్వామి, నారాయణ,దేగల కృష్ణస్వాములు, వెంకట కృష్ణ, రమేష్,గంగరాజు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ



<u>*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 5*</u>

మండల పరిదిలోని తల్లాడ రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్బంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యు. నరసింహారావు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా యు. నరసింహారావు మాట్లాడుతూ నేల ఆరోగ్య ఆవశ్యకతను తెలియజేస్తూ నేల ఆరోగ్యాన్ని అధిక రసాయన ఎరువులు వినియోగించి పాడు చేయకుండా నేలలో సేంద్రియ పదార్థాన్ని కాపాడుకుంటూ రసాయన శాతాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులంతా మొగ్గు చూపి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు రసాయన ఎరువులు కాకుండా జీవసంబంధమైన ఎరువులను వాడుతూ నేల ఆరోగ్యం కాపాడటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఎంపిపి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నేల పరిరక్షణలో భాగంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తమ కమతంలో వాడటం లేదని కొన్ని సంవత్సరాల నుండి సేంద్రియ వ యవసాయం చేస్తున్నానని రైతులంతా కూడా రసాయన ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, తల్లాడ పిఏసిఎస్ చైర్మన్ రెడ్డ ం వీరమోహన్ రెడ్డి, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, మండల వ్యవసాయాదికారి ఎండి తాజుద్దీన్, డివిజన్ ఉద్యానవన అదికారులు మీనాక్షి, అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి గురుమూర్తి, రైతులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో డా. మట్టా



<u>*సత్తుపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలోగల శివాలయంలో గురుస్వామికోటి స్వామి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మాలాధారుల ఇరుముడి ఘనంగా జరిగింది. టిఆర్ఎస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్ పాల్గొన్నారు. కిష్టారం రామాయలంలో ఇరుముడి కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములకు, భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్, గురుస్వామి కోటి, దీక్షా దారులు దయానంద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మనేని ప్రసాద్‌రావు, దొడ్డా శ్రీనివాసరావు, యువ నాయకులు పకృద్దీన్, కొండలరావు, మల్లెల్లి నర్సింహారావు, అయ్యప్ప స్వాములు, వేంసూరు పాల్గొన్నారు.

## రైతులు మేలైన యాజమాన్య పద్దతులను పాటించాలి



<u>*సత్తుపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*</u>

సారవంతమైన నేలను రక్షించడానికి మేలైన యాజమాన్య పద్దతులను పాటించాలని మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు రైతులకు సూచించారు. సోమవారం కొత్తూరు, కాకర్లపల్లి, బి. గంగారం,సధాశివుని పాలెం,, రైతు వేధికలలో ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలోఅధిక రసాయనాల కలిపిన నీటిని భూమిలోకి వదలడం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడం వంటి కారణాలతో నేలలు కలుషితమవుతున్నాయని అన్నారు. సిఫారసు మేరకే ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయాలని అన్నారు. భూమిలో సేంద్రీయ శాతాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట పైర్ల నియమం పెంచాలని సూచించారు. మట్టి నమూనాల సేవకరణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు టి. సుజాత, వ్యవసాయ విస్తరణ అధికారులు స్వాతి, ఆశా జ్యోతి, నరేష్, సాయి వాసంతి తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయ తాంబూలాల వేడుకకు సండ్ర దంపతులు హాజరు

**పెనుబల్లి:** తిరువూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన కొత్త కారాయిగూడెం సర్పంచ్ దొడ్డపనేని శ్రీదేవి రవి దంపతుల కుమార్తె నిశ్చయ తాంబూలాల వేడుకలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ హనూక్, ఎంపిడిఓ మహాలక్ష్మి, చెక్కిలాల మోహన్‌రావు, లక్కినేని అలైఖ్య వినీల్, చీకటి బేబి శకుంతల రామారావు, కనగాల వెంకట్రావు, చెక్కిలాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## వినుకొండ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

<u>*సత్తుపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*</u>



మండల పరిధిలోని గౌరిగూడెం గ్రామానికి చెందిన సోషల్ మీడియా వినుకొండ వెంకటేశ్వరరావు మాతృమూర్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం వినుకొండ స్వగృహానికి వెళ్లి ఆయన మాతృ మూర్తిని పరామర్శించి ఎమ్మెల్యే సండ్ర కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, సధాశివునిపాలెం సర్పంచ్ , ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, ప్రభాకర్, దేశిరెడ్డి అక్కిరెడ్డి, పాకాలపాటి శ్రీనివాసరావు, చెన్నారెడ్డి, వెంకట రామయ్య, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ ఆధ్వర్యంలో జీపు జాతా



<u>*పెనుబల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త*</u>

సిపిఎస్ విధానం రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని, నూతన విద్యావిధానం 2020ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూటిఎఫ్‌జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జీపు యాత్ర సోమవారం లంకపల్లి జట్పీఎస్ఎస్, వియం. బంజర జట్పీఎస్ఎస్, టేకులపల్లి మోడల్ స్కూల్ నందు నిర్వహించారు. యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వవల్సిన బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకోవడానికి సిపిఎస్ అనే పథకాన్ని తీసుకొచ్చాయని, ఈ నూతన పెన్షన్ పాలసీల వలన ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, కనీస పెన్షన్ కూడా రాని దుస్థితి వచ్చిందని, వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ పథకం పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. నరసింహారావు, జిఎస్ఆర్, రమేష్, వివి. రామారావు, ఎం. నరసింహారావు, జి. వీరస్వామి, ఎన్.హెచ్. ప్రసాద్, ఆడిటర్ బి. కృష్ణారావు, జి. హనుమంతు, కె. నాగరాజు, జి. రవికుమార్, టి. వందనం, పి. వెంకటేశ్వరరావు, వి. సోమ్లు నాయక్, ఏ. సైదారావు, సిహెచ్. శ్రీలత, కె. నరేంద్ర, ఎం. ఝాన్సీ, ఎం. సౌజన్య, బి. వెంకట్రావు, పి. ప్రియసుధ, ఎం. నూతన కుమారి, ఎస్. రఘునందన్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని జీపు జాతాను విజయవంతం చేశారు.




## సిపిఎస్ విధానం రద్దు చేయాలి



<u>*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 5*</u>

స్కూల్ టీచర్స్ ఫెడేరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో సిపిఎస్ విదానం రద్దు చేసి, పాత పెన్షన్ విదానం పునరుద్దరించాలని , నూతన విద్యావిదానం 2020 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్త జీపు యాత్ర సోమవారం తల్లాడ మండలంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదరి ్శ పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకోవడానికి సిపిఎస్ అనే పథకాన్ని తీసుకొచ్చాయని ఈ నూతన పెన్షన్‌పాలసీ వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని కనీస పెన్షన్ కూడా రాని దుస్తితి వచ్చిందని వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్దరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు జిఎస్ ఆర్ రమేష్, వివి రామారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు పర్మా, సుధాకర్, నాయకులు దాసు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు,దగ్గుల కమలాకర్‌రెడ్డి, సమ్మయ్య, పాపయ్య పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫాం పంపిణీ



<u>*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 5*</u>

మండలంలోని ఆశా కార్యకర్తలకు తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు యూనిపాంలు పంపిణీ చేసారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో వీటిని 57 మంది ఆశా వర్కర్లకు అందించారు. ఈ సందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ తెరాస ప్రబుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. ఆశా వర్కర్లు కరోనా కాలంలో కూడా కష్టపడి వైద్యసేవలు అందించారని గుర్తు చేసారు. ప్రభుత్వం నుండి వచ్చిన రెండు జతల యూనిఫాంను మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డం వీరమోహన్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి నవ్యకాంత్,డాక్టర్ జ్యోతి, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, సిహెచ్ఓ భాస్కర్ , డి వెంకట్‌లాల , గరిడేపల్లి వెంకటేశ్వరరావు, జివిఆర్, శీలం కోటారెడి ,ఆసుప త్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్‌సి, ఎంఎల్ఏ



<u>*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 5*</u>

వ కుర్నవల్లి గ్రామంలో కాబోయే నూతన వధూవరులు అయిలూరి రామలింగారెడ్డి-ప్రియాంక దంపతులను ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య, ఎంఎల్‌సి తాతా మధు, ప్రవాస భారతీయుడు చేగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జానకి ఆశీర్వదించారు. కుర్నవల్లి పంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అయిలూరి లక్ష్మి, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, డైరక్టర్ పోతురాజు కోటయ్య, అయిలూరి వెంకట కోటారెడ్డి, పోతురాజు వెంకటయ్య, గంటల వెంకటాచారి, అయిలూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# బిజేపి అధికారంలోకి రావడం ఖాయం



*నేలకొండపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:*
రాభోయే ఎన్నికలలో రాష్ట్రంలో బిజేపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం నేలకొండపలి ్ల నందు మండల బిజేపి పార్టీ కమిటి సమావేశం అధ్యక్షుడు మన్నె కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం వెంటనే రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రం ఇంఛార్జ్‌లను, బూత్ కమిటిలను నియమించారు. ఈ సమావేశంలో నేలకొండపలి ్ల మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, పాలేరు నియోజకవర్గం కన్వీనర్ సంతోష్‌రెడ్డి, మండల బిజేపి ప్రధాన కార్యదర్శి మీగడ గోపి, నాయకులు జ్ఞానరత్నం, మన్నె రాధాకృష్ణ, కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, చెరుకుపల్లి వెంకట్, మల్లేష్, వెంకయ్య, రమేష్, మొయినుద్దీన్, ఖాజా, మర్రి శివ పాల్గొన్నారు

# భూసారాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టండి

## ఏడిఏ ఎస్.విజయచంద్ర

*నేలకొండపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:*
భూసారాన్ని పెంపొందించేందుకు రైతులు చర్యలు చేపట్టాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. భూసారం పెంపుదలకు అవసరమైన జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పశువుల పెంట వంటి ఎరువులను వాడాలని ఆయన చెప్పారు. ప్రపంచ మృత్తిక దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నేలకొండపలి ్ల మండలంలోని ఎనిమిది రైతు వేదికల నందు క్లస్టర్ స్ధాయి రైతు అవగాహనా



కార్యక్రమాలు నిర్వహించారు. దీంట్లో భాగంగా మండ్రాజుపల్లి రైతువేదిక నందు జరిగిన రైతు అవగాహనా సదస్సులో ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ భూమి లోని సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని రైతులు తగ్గించాలని ఆయన చెప్పారు. భవిష్యత్‌లో భూసారాన్ని పెంపొందించేందుకు రైతులు సమాయత్తం కావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల వ్యవసాయ అధికారి ఎస్‌వికే నారాయణరావు, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, గ్రామ రైతుబంధు సమితి కన్వీనర్ నెల్లూరి వెంకటరత్నం, ఏఇవో అవినాష్, రైతులు దండా రాధాకృష్ణ, తాటికొండ కన్నయ్య, నెల్లూరి అప్పారావు, కాకాని రాంబాబు, మంకెనపలి ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఈకేవైసి నమోదు చేసుకోవాలి



*నేలకొండపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:*
పిఎం కిసాన్ పధకంను పొందదల్చిన రైతులు వెంటనే ఈకేవైసి నమోదు చేసుకోవాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. సోమవారం మండ్రాజుపల్లి, పైనంపల్లి, నాచేపలి ్ల, చెరువుమాధారం, గువ్వలగూడెం, నేలకొండపల్లి క్లస్టర్‌ల పరిధిలో గల రైతులకు మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యం లో అధికారులు ఈకేవైసి నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ మండలంలో ఇంకా 1415 మంది రైతులు ఈకేవైసి నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. రైతులు ఈకేవైసి పూర్తి చేసుకున్న తర్వాతనే 13వ విడత డబ్బులు జమ అవుతాయని ఆయన చెప్పారు. రైతులు తమ ఆధార్‌ను మొబైల్ నెంబర్‌కు లింక్ చేయించుకోవాలని చెప్పారు. ఈకేవైసి నమోదు చేసుకోని రైతులను గుర్తించి వారిని ఈకేవైసి నమోదు చేసుకునే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ నారాయణ రావు, ఏఇవోలు అవినాష్, ఉదయ్, శిరీష, అరవిం ద్, దుర్గాభవాని, రామకృష్ణ, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్ అందజేత

*తిరుమలాయపాలెం,డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి మాధవికి జిల్లా టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ రూ. 50వేలు విలువ చేసే ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్‌ను వారి తండ్రి తాత కృష్ణయ్య చేతుల మీదుగా అందజేశారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురాఆవాలని కోరారు. గ్రామాల్లో వివిధ సమస్యలను ఎమ్మెల్యే మధుకు గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, దూదిమెట్ల శ్రీను, చామకూరి వెంకట్, తత రవీందర్, పసలాది ముత్తయ్య,గురవయ్య, గోకినపల్లి వెంకన్న, పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

*చింతకాని, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ దేవస్ధానం నూతన కమిటీని 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వారిచే సోమవారం ప్రమాణ సీకారం చేశారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ... దేవలయ అభివృద్ధి కమిటీని కులాలకు మతాలకు అతీతంగా కలుపుకొని పోవడం అనేది చాలా గొప్ప నిర్ణయం , ఇలా కలిసి ఉండటం వలన దేవాలయ అభివృద్ధి అని తెలిపారు. నూతన దేవాలయ చైర్మన్‌గా ఎన్నికైన దమ్మాలపాటి వెంకట్వేరుని కమిటీ సభ్యులుగా తన్నీరు రాజేంద్రబాబు, ఆకుల చంద్రయ్య, మంచాల సుధాకర్, బచ్చు మంగమ్మ, పోతురాజు గోపాలరావు, గంధసిరి వెంకటేశ్వర్లు, మాజీ అఫీషియల్ మెంబర్‌గా ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు ఎన్నికైన వారందరిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంల పెంట్యాల పుల్లయ్య, కిలారు మనోహర్ బాబు, ోపూరి పూర్ణయ్య, గురజాల హన్మంతరావు, బండి సుభద్ర, పఠాన్ షబ్బీర్ ఖాన్, రత్నాకర్, జాలగబోయిన కృష్ణ, ఆడెపు శ్యాంసుందర్, ఆకుల చంద్రయ్య, బండి తరుపయ్య, షేక్ జానిమియా, కొంపల్లి వెంకటి, గంధశిరి శ్రీను, గంధశిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీలో ముదిగొండ కాంగ్రెస్ నాయకులు

*ముదిగొండ,డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
రాష్ట్రంలో రైతాంగం ఎదరుకుంటన్న సమస్యల మీద సోమవారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ వద్దకు నిరసన ర్యాలీలో మండలం నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్బబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు పసుపులేటి దేవేంద్రం, సిమ్మసరినత ఎల్లయ్య, పందిరి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుల్లెడు బబు, ఇలవల పుల్లారెడ్డి, కందిమల్ల వీరబబు, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్వి మొహమ్మద్ అజ్గర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు జెట్టి వినోద్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మండపూడి ఆనందరావు, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వట్టికూటి ఉపేందర్, పెద్దమండవ గ్రామ ఎంపీటీసీ సభ్యులు కుక్కల వెంగళరావు, వివిధ హోదాల్లో నాయకులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ మృత్తిక దినోత్సవం

*ముదిగొండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
మానవ జీవానానికి మట్టి మూలాధారం నేలను కాపాడుకోవడం మనందరి బాధ్యతగా భావించాలని జీవన మనుగడకు ఆధారమైన మట్టినీ మనమే రక్షించుకోవాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గా అన్నారు. రైతువేదికలో వారు మాట్లాడుతూ.... రైతులు సేంద్రిక పద్దతి ప్రకాంర సాగు చేపడితే భూమిని సారవంతం చేయడంతో పాటు ఆరోగ్య కరమైన పంటలు పండించవచ్చన్నారు. సేంద్రియ సాగును ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి వ్యవసాయ శాఖాధికారులు సూచనలు పాటిసేనత రైతులకు మేలు జరుగుతుం దన్నారు. రైతులు, అధికారులు పాల్గొన్నారు.




## సామియో స్వచ్ఛంద సంస్థ సేవలు అమోఘం



*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్*
మండల పరిధిలోని ఏదులాపురం గ్రామ పంచాయతీలోని సామియో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఏదులాపురం గ్రామానికి చెందిన 70ఏండ్లు నిండిన 54 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సామియో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విజయ్ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి మంచి పనులు మరెన్నో చేయాలని కోరారు. అనంతరం సామియో స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ వురడి విజయ్ మాట్లాడుతూ.. ఈ రగ్గులను మండల పరిధిలోని 16 గ్రామాల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇలా ప్రతీ ఏటా చలికాలంలో రగ్గులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వురడి సుదర్శన్‌రెడ్డి, పొన్నెకంటి నరసింహారావు, గడ్డం సిద్ధూ, పొన్నెకంటి అనీష్, వేర్పుల జయప్రసాద్, మామిళ్ల ఉమాకర్, మామిళ్ల పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్*
మండల పరిధిలోని పెద్దతండ సబ్ స్టేషన్ పరిధిలో గల బైపాస్ రోడ్, సత్యనారాయణపురం, చిన్నతండా, బృందావనం కాలనీ తదితర ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఉంటుందని ఏదులాపురం ఏఈ క్రాంతి సింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేస్తున్నందున విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## శ్రమజీవుల అభ్యున్నతికై పోరాడిన వ్యక్తి మద్దినేని



*తిరుమలాయపాలెం,డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
శ్రమజీవుల అభ్యున్నతికై మద్దినేని వీరభద్రం చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగా హేమంతరావు సోమవారం పేర్కొన్నారు. వీరభద్రం సంతాప సభఅ మాట్లాడుతూ సాయుధ పోరాట యోధుడు చావా వెంకటేశ్వరరావు స్పూర్తితో మండలంలో సీపీఐ పార్టీని బలోపేతం చేస్తూ స్ధానిక సంస్ధల ఎన్నికల్లో దశాబ్దాల పాటు శాసించేలా సీపీఐని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేశారన్నారు. పలు దఫాలు సీపీఐ మండల సహాయ కార్యదర్శిగా, వార్డు సభ్యులుగా, సొసైటీ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన గ్రామాభివృద్ధికి, రైతుల శ్రేయస్సుకై ఎనలేని సేవలు చేశారని తెలిపారు. వీరభద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,,మహ్మద్ మౌలానా , దంతాల బాలరాజు ,డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు గోపాల్, కృష్ణ, మండల రైతుబందు కన్వీనర్ చావా శివరామకృష్ణ, మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొప్పుల అవోక్, సర్పంచ్ కొండబాల వెంకన్న, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, ఇంటూరి వెంకటేశ్వరరావు, చావా వెంకట్రావు, కోలిచలం స్వామి, ఆయా పార్టీలు, నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున తదతరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**-మొక్కవోని దీక్షతో ప్రాజెక్టుల పనులు**

**-ఫండ్స్ ఇవ్వకుండా తొక్కిపడుతున్న కేంద్రం**

**-10 నియోజకవర్గాల్లో గులాబి జెండా ఎగురవేస్తాం**

**-రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**-ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:*

ఏజెన్సీ ప్రాంతం సమగ్ర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, ప్రత్యేకంగా పినపాక ఏజెన్సీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ.100 కోట్లు ఇచ్చారని, ఇంత పెద్ద ఎత్తున సీఎం కేసీఆర్ నిధులు ఇవ్వడం గొప్ప విషయం అని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాజ అజయ్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రాష్ట్రానికి రావాల్సిన ఫండ్స్ తొక్కిపడుతుందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ బ్యారేజ్ పనుల అనుమతుల పేరుతో కేంద్ర ప్రభుత్వం మోకాళ్లు అడ్డుతుందన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మొక్కవోని దీక్షతో నిర్మాణ పనులు జ రుపుతున్నారని అన్నారు. సీతమ్మసాగర్ బ్యారేజ్ పనులు వడివడిగా జరుగుతున్నాయన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందన్నారు. పినపాక ఏజెన్సీ అభివృద్ధి పైన సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని, సీఎం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ రూ.100 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అధనంగా మరో రూ.46.22 కోట్ల డీఎంఎఫ్ కింద ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విచ్చినం చేసేందుకు కేంద్రం ఎమ్మెల్యేలను ప్రలోబపెట్టి ప్రభుత్వాన్ని కూలగొట్టాలని బీజేపీ చేసే ప్రయత్నాలు, కుట్రలు తిప్పికొట్టడంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు అద్భుతంగా పని చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అత్యంత నిబద్ధత కలిగిన ఎమ్మెల్యేగా రేగా కాంతారావు గుర్తింపు పొందారన్నారు. పినపాక ఏజెన్సీకీ పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చేందుకు రేగా కాంతారావు చేస్తున్న కృషి అద్భుతమైందన్నారు. ఎమ్మెల్యే కొనుగోళ్ల వ్యవహారంలో కుట్రలు తిప్పి కొట్టడంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు కీలకపాత్ర పోషించారన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో గులాబి జెండా ఎగురవేస్తామన్నారు. మణుగూరు బస్టాండ్ రూ.4 కోట్ల వ్యయంతో ఆధునీకరస్తాం అన్నారు. అశ్వాపురంలో డ్రైన్, సెంట్రల్ లైటింగ్ కోసం రూ.4 కోట్లు, మొండికుంట గ్రామంలో డ్రైన్ నిర్మాణం రూ.1.50 కోట్లు వ్యయంతో నిర్మించే పనులకు, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.2.50 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మునుపెప్పుడూ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో భారీ ఎత్తున నిధులు ఏజెన్సీ అభివృద్ధికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అశ్వాపురం జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, రాముల సోమయ్యలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణలో వచ్చిన అభ్యంతరాలను విచారణ చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, డిసెంబర్ 5 - ప్రబాతవార్త:*



ప్రత్యేక ఓటరు సవరణలో వచ్చిన అభ్యంతరాలను క్షేత్రసేథ్థయిలో విచారణ నిర్వహించి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, బూత్ స్థాయి అధికారులతో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నర్వహించారు. భవిష్యత్తు ఓటర్లతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు స్వీప్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. మార్పులు, మరణించిన ఓటర్లు తొలగింపు ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు పాటించాలని, గత నెల 26, 27 తేదీలతో పాటు ఈ నెల 3,4 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక క్యాంపుల్లో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భవిష్యత్తు ఓటర్లు, జనవరి 1, 23 వరకు 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేసేందుకు కళాశాలల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. దివ్యాంగ, ట్రాన్స్‌జెండర్లు, వయోవృద్దులు, కొండరెడ్లను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా భద్రపర్చాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌వోలు రత్న కల్యాణి, విజయకుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు, పాల్గొన్నారు.

# రైతుల కొంపముంచిన "ధరణి"

**12 లక్షల ఎకరాలు పార్ట్-బి లో నమోదు**

**ఈపోర్టల్ రద్దుకు రాష్ట్రవ్యాప్త ఆందోళన**

**కలెక్టర్‌కి వినతిపత్రం అందించిన భట్టి విక్రమార్క**



*ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి-ఖమ్మం*

కెసిఆర్ ధరణి పోర్టల్ అనేకమంది రైతుల ప్రయోజనా లకు నిలువునా నిప్పు పెట్టిందని సిఎల్‌పి నేత మల్లు.భట్టి విక్రమార్క పునరు ద్ఘటించారు. దీని రద్దుకోరుతూ కొద్దిరోజులుగా కాంగ్రెస్ పార్టీ మొదలెట్టిన ఆందోళన క్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ,రెవెన్యూ రికార్డుల ప్రక్షాళణ పేరుతో, యంత్రాంగం వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, వేలాది రైతు కుటుంబాలకు ద్రోహం జరిగిందన్నారు. వారి భూ యాజమాన్య హక్కులకు భంగం వాటిల్లిందని, అసలైన రైతులెందరో తమ హక్కులు కోల్పోయి అలోలక్ష్మణా అని రోధిస్తున్నారని నొచ్చుకున్నారు. డిసిసి అధ్యక్షులు పువాళ్ళ. దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులను ఉద్దేశ్యించి భట్టి మాట్లాడుతూ, లోడగ ప్రభుత్వాలు రాష్ట్రంలో మొత్తం 24లక్షల ఎకరాలకు సంబంధించిన హక్కుల్ని రికార్డుల్లో నిర్వివాదంగా నిక్షిప్తం చేయగా, కెసిఆర్ సర్కార్ మాత్రం కేవలం 12 లక్షల ఎకరాల నమోదుచేయడానికి తలకిందుల యిందని దుయ్యబట్టారు. ధరణిలోని దోషాలను సరిచేయలేకపోగా, నెలల తరబడి బాధిత రైతులను రెవెన్యూ యంత్రాంగం కాళ్ళరిగేలా తిప్పిస్తున్నదన్నారు. ఏదేని సర్వే నెంబర్లలో ప్రభుత్వం తమ అవసరాలకోసం, ఎప్పుడైనా "భూసేకరణ" చేస్తే, ఎన్ని ఎకరాలు ఎక్వైయిర్ చేశారో, స్పష్టంగా గుర్తించి వాటిని మాత్రమే "నిషేధిత ఆస్తుల జాబితాలో" పెట్టాలి తప్ప, ఆ నెంబర్లో ఎంత ఉంటే అంత విస్తీర్ణాన్ని "ప్రిహిబిట్" చేసిపారేయడం చూస్తుంటే, దీన్ని "నపుంసక రెవెన్యూ" అనడానికి ఏమాత్రం సంకోచించక్కర్లేదని గేలిచేశారు. దీనివల్ల ఎంతమంది రైతులు ఇబ్బందిపడుతున్నారో కనీసం సర్కార్‌కి ఒంటిమీద స్పృహ ఉందా అని నిలదీశారు. ఎసైన్డ్ కమిటీలను రద్దుచేసి, గత 8ఏళ్ళుగా భూపంపిణీ కార్యక్రమాన్ని అటకెక్కించారని, నిరుపేదలకు గృహవసతి కోసం అసలు భూసేకరణే చేయడంలేదని, కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళలోనే బడుగులు బతుకుతన్నారని, డబుల్‌బెడ్ రూం పథకం సంపూర్ణ అవసరాలను తీర్చడంలేదని పెదవి విరిచారు. ధరణిని తక్షణం రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం ఉధృతమవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ సమస్యలన్నింటిమీద సమగ్ర అధ్యయనం చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాజీ జడ్‌పి ఛైర్మెన్ చందా.లింగయ్యదొర, కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి డానియేల్, కాంగ్రెస్ అనుబంధసంఘాల అధ్యక్షులు శేఖర్, బొందయ్య, సౌజన్య, సంతోష్, వీరభద్రం, పిసిసి సభ్యులు రాందాసునాయక్, నాగేశ్వ రరావు, వడ్డె నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, పర్యవేక్షకులు రాపోలు జయప్రకాష్, మనోహర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బుల్లెట్‌బాబు, మల్లెల అజయ్, కిషోర్, రవిశంకర్, యర్రం బాలగంగాధర్ తిలక్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555